0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 54 విశాఖపట్నం, 02 డిశంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు: ఈవో ధర్మారెడ్డి

తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో ధర్మారెడ్డి తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది డిసెంబరు 23వ తేదీ నుంచి జనవరి 12 తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించనున్నట్లు ఈవో చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు. భక్తులు క్యూల్కెన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ఎక్కువ సమయం వేచి ఉండడాన్ని నివారించేందుకు గాను డ్యాంక్లాట్ టోకెన్లు జారీ చేస్తున్నట్లు చెప్పారు.

తిరుపతి, తిరుమలలోని 10 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా డిసెంబరు 22 నుంచి 4,23,500 సందర్భంగా డయల్ యువర్ ఈవో టోకెన్లు జారీ చేస్తాం.

(మిగతా 2లో)

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు : సజ్జల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హులైన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాల జీవో ద్వారా న్యాయం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు శుక్రవారం అమరావతిలో సజ్జలను కలిసి జర్నలిస్ట్ హౌసింగ్ జీవోలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ జీవో పై జర్నలిస్టులు అభిప్రాయాలను ఆయనకు వివరించారు. సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు.

ఇటీవల కాలంలో జగనన్న ఇళ్ల

(మిగతా 2లో)

ఏపీ ప్రజలకు తుఫాన్ ప్రమాదం

నెల్లూరు-మచిలీపట్నం మధ్య తుఫాను తీరం దాటబోతోంది. నాలుగో తేదీ రాత్రి 5వ తేదీ తెల్లవారుజామున తుఫాను తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. కోస్తావ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది వాతావరణ శాఖ. తుఫాను ముంచుకొస్తున్న నేపథ్యంలో మూడో తేదీన కోస్తాలో ఆరెంజ్, ఎల్లో అలెర్ట్.. నాలుగో తేదీన ఆరెంజ్, రెడ్ అలెర్ట్.. ఐదో తేదీన కొన్ని జిల్లాల్లో ఎల్లో, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్, మిగిలిన కోస్తా జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఏపీ పై తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుంది .. కోస్తా రాయలసీమకు భారీ వర్ష సూచన ఉంది. కోస్తా అంతా ప్రభావం ఉంటుందని అధికారులు అంటున్నారు. మూడు నాలుగు, ఐదు, ఆరు తేదీల్లో కొన్ని చోట్ల భారీ నుంచి.. మరికొన్ని చోట్ల అతిభారి వర్షాలు.. అత్యంత భారీ వర్షాలు కూడా కురుస్తాయని అంటున్నారు.

తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలకు తోడు.. బలమైన ఈదురు గాలులు వీస్తాయని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. చెట్లు కూలిపోతాయి.. కచ్చా ఇల్లు పడిపోతాయని అంటున్నారు. దక్షిణ కోస్తా పరిసర ప్రాంతాల్లో తీరం దాటినప్పటికీ.. ఆ తర్వాత తుఫాను ప్రభావం ఉత్తర కోస్తా పైన ఎక్కువగా చూపుతుందని అంటున్నారు. ఆరో తేదీ వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళద్దని సూచిస్తున్నారు.

2న ఎల్లో అలర్ట్: ప్రకాశం నెల్లూరు తిరుపతి జిల్లాలకు

3న ఆరెంజ్ అలర్ట్: విశాఖ, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణ, బాపట్ల,, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, యానం లకు

3న ఎల్లో అలర్ట్: శ్రీకాకుళం, పార్వతి పురం మన్యం, విజయనగరం, అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్

4న రెడ్ అలర్ట్ : అల్లూరి జిల్లా, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణ, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, యానం లకు

4న ఆరెంజ్ అలర్ట్ : శ్రీకాకుళం పార్వతీపురం మన్యం విజయనగరం విశాఖపట్నం ఏలూరు ఎన్టీఆర్ గుంటూరు పలనాడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

4న ఎల్లో అలర్ట్: అన్నమయ్య వైయస్సార్ కడప నంద్యాల చిత్తూరు జిల్లాలకు

5న రెడ్ అలర్ట్: అల్లూరి అనకాపల్లి

(మిగతా 2లో)

అర్ధరాత్రి వాహనాలకు నిప్పు

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబరు 1 తెల్లవారుజాము (నవంబరు 30 అర్ధరాత్రి) సుమారు ఒంటిగంటన్నర సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు మద్యం సేవించి, ఆ మత్తులో ఆరు వాహనాలకు నిప్పు పెట్టారు. అర్ధరాత్రి మంటలు చెలరేగడంతో స్థానికులు కేకలు పెట్టగా ఆ వాహనాలను నిలిపిన ఇంటి ఓనరు నూరంపూడి ఆనందరావు, కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, వాహనాలు మంటల్లో కాలిపోతున్నాయి.

ఈ సంఘటనపై ఎస్. ఆనందరావు, ఎం. చిన్నారావు, రమణమ్మలు ఇచ్చిన కంప్లెయింటు ఆధారంగా వన్‌టౌన్ ఎస్సై పురుషోత్తమ రావు ఆధ్వర్యంలో ఇన్చార్జి ఎస్సై భాస్కర్ దర్యాప్తు చేస్తున్నారు. కాలిపోయిన వాహనాలలో మూడు స్కూటీలు, డియో, టివిఎస్ జుపిటర్ 125,

ఒల్డ్ సుజుకి సమురాయ్ ఉన్నాయి. వీలైనంత త్వరగా నిందితులను పట్టుకుంటామని వన్‌టౌన్ సిఐ బి. భాస్కరరావు ఈ సందర్భంగా తెలిపారు.

నిర్యాణం

కీర్తి శేషులు బాదంపూడి లక్ష్మి గారు

మాబలకంచని ఆప్యాయతానురాగాలతో మందికి మారుపేరుగా మాఅందరి హృదయాలలో చెరగని ముద్రవేసి మాకుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి ఆకస్మికంగా మమ్మల్ని వీడి దివంగతులైన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ ...

తేది 02-12-2023న మధ్యాహ్నం (MIG-2-195, RAJEEVNAGAR, KURMANNAPALEM, VISAKHAPATNAM) నందు వైకుంఠ సమారాధన చేస్తున్న విషయము తెలియచేయడమైనది

ఇట్లు
బాదంపూడి కాళీ జగన్మోహనరావు,
వారి కుమారులు మరియు కోడళ్ళు

(మొదటి పేజీ తరువాయిలు)

ఏపీ ప్రజలకు తుఫాన్ ప్రమాదం

కాకినాడ అంబేద్కర్ కోనసీమ ఉభయగోదావరి ఏలూరు యానాం జిల్లాలకు

5వ ఆరంజ్ అలర్ట్ : కృష్ణ ఎన్టీఆర్ జిల్లాలకు

5వ ఎల్లో అలర్ట్ : గుంటూరు పల్నాడు బాపట్ల జిల్లాలకు.

వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు: ఈవో ధర్మారెడ్డి

తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, శ్రీగోవిందరాజస్వామి కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, శ్రీగోవిందరాజస్వామి కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు, డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, అర్జిత బ్రహ్మోత్సవం సేవలను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఈ సేవలను డిసెంబరు 25 నుంచి 30వ తేదీ వరకు ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. డిసెంబరు 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4.30 నుంచి 5.30 గంటల మధ్య చక్రస్నానం నిర్వహిస్తాం. నాదనీరాజనం వేదికపై ఏకాదశి రోజున విష్ణుసహస్రనామ పారాయణం ఉంటుంది. అదేరోజు గీతాజయంతి రావడంతో భగవద్గీత అఖండపారాయణం నిర్వహిస్తాం. తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న ధ్యానాలయంలో నవంబరు 14వ ప్రారంభమైన రుద్రాభిషేకం డిసెంబరు 12వ తేదీ వరకు కొనసాగుతుంది. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 12వ తేదీ నుంచి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుంచి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. డిసెంబరు 17 నుంచి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం కావడంతో ఉదయం సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పఠనం జరుగుతుంది. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో డిసెంబరు 23న గీతాజయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత పాటలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తాం. 2024 సంవత్సరం క్యాలీ, క్యాలెండర్లు తిరుమల, తిరుపతితో పాటు చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, ఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, కాకినాడ, కర్నూలులోని తితిదే కల్యాణమండపాల్లో అందుబాటులో ఉన్నాయి. తిరుమలలో గదులు పొందిన భక్తులు కాషన్ డిపాజిట్ ప్రస్తుత స్థితిని తెలుసుకునేందుకు తితిదే వెబ్‌సైట్‌లో కాషన్ డిపాజిట్ రీఫండ్ ట్రాకర్‌ను పొందుపరిచాం.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు : సజ్జల

పథకం ద్వారా సెంటు స్థలం పొందినవారు, గతంలో టిడ్కో ఇళ్లు గాని మరే ఇతర ప్రభుత్వ పథకంలో ఇంటి స్థలం లబ్ధి పొందిన జర్నలిస్టులు వాటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసే అవకాశాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తద్వారా జర్నలిస్ట్ హౌసింగ్ పథకానికి అర్హులుగా పరిగణించేలా చూస్తామని చెప్పారు.

గతంలో ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల జీవోకు ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో ఎదురైన ఇబ్బందులు అన్నిటినీ పరిగణనలోనికి తీసుకొని జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వమే లే ఔట్ వేసి డెవలప్మెంట్ చేయడంలో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తుండని అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. గతంలో ఈ డవలప్మెంట్ ఖర్చు సొసైటీలు భరించేవని ఇప్పుడు అందులోనూ ప్రభుత్వ భాగస్వామ్యం వున్న విషయాన్ని గమనించాలని కోరారు.

జిల్లాల వారీగా ప్రభుత్వ స్థలాలు గుర్తించి ఏలైనంత త్వరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి నేతృత్వంలో స్క్రూటిని కమిటీ నియమిస్తామని, అందులో జర్నలిస్టులకి భాగస్వామ్యం కల్పిస్తామని ఆ కమిటీ నిర్ణయం మేరకే స్థలాల ఎంపిక పుంటుందని చెప్పారు.

ఈ ఏడాది అక్రిడేషన్ లేని వారికి సీనియారిటీ ప్రాతిపదికన స్థలాలు కేటాయించే అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. జర్నలిస్టులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షులు కేజీ రాఘవేందర్ రెడ్డి, జి. జనార్దన్ రావు, అధ్యక్షులు బి .రవికాంత్, ఉపాధ్యక్షుడు కొయిలాడ పరుశురాం, సహాయ కార్యదర్శులు బందర శివప్రసాద్, ముప్పిడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పాడేరు కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, (విశాఖ సమాచారమ్): రానున్న రెండు మూడు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట చేతికొచ్చి కల్లాలలో ఉన్న వరి పనలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేసారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా, తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ రైతులను అప్రమత్తం చేసారు. అదే విధంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గిరిజనులు గెడ్డలు వాగులు దాటి ప్రయాణించవలసిన సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా మరియు మండల స్థాయి అధికార యంత్రాంగం స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వారి నోటీసుకు వచ్చిన సంఘటనలపై వెంటనే స్పందించి సేవలు అందించాలని ఆదేశించారు. వాయుగుండం సోమవారం సాయంత్రానికి చెన్నై-మచిలీపట్టణం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, కొన్ని ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

రూ. 50 లక్షలతో సిమెంట్ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కె.కోటపాడు మండలం చౌడువాడ పంచాయతీ గవరపేట సంతోషిమాత ఆలయం నుండి శెరి రోడ్డు వెళ్లే మార్గం గతంలో ఇంతకు ముందు నడక మార్గంగా ఉండేది. ఈ మార్గం గుండా సుమారు 300మంది రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. ఆ గ్రామంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించి రైతుల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేయించారు. కాగా 600 మీటర్ల పొడవైన సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం మంత్రి చొరవతో వేగంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తారువ లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రైతులు రాంపేటి రామానాయుడు మంత్రితో మాట్లాడుతూ ఎట్టకేలకు తమకు కావలసిన మౌళిక వసతులు సదుపాయాల కల్పనకు కృషి చేసిన మంత్రి తాము ఎంతగానో ఋణపడి ఉన్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి చేసిన పనులను కొనియాడారు. రైతులకు మంచి చేసిన ప్రభుత్వాన్ని, మంత్రి ని ఎన్నటికీ మర్చిపోలేమని, అన్ని విధాల సమగ్ర అభివృద్ధికి ముత్యాలనాయుడు కృషి ఎనలేనిదని తెలిపారు. అనంతరం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకి రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజి రాజు, ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ అప్పాలరాజు, ఆకుల సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ సారథి వైఎస్ జగన్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): దేశంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని రాబోయే ఎన్నికల్లో 175 సీట్లలో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని యలమంచిలి మున్సిపాలిటీ ఎర్రవరం సచివాలయ పరిధిలో కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు అధ్యక్షతన శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రమాకుమారి, ఎంపీపీ బోడెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్య దొరలు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహితమైన సంక్షేమ పాలన అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి రహితమైన సంక్షేమ పాలన అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. పేదవారిపై ప్రేమతో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎర్రవరం సచివాలయ పరిధిలో 33 పథకాల లబ్ధిదారులకు రూ. 23,94,69,984 కోట్లను పేదల ఖాతాల్లో నేరుగా జమచేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వైసీ రాష్ట్ర ప్రజలు ఉన్నారని చెప్పారు.అనంతరం లబ్ధిదారులకందించిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించి, సచివాలయంలో వైసీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ఎస్. కొండలరావు, మున్సిపల్ మ్యానేజర్ ప్రభాకర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహ మూర్తి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

అల్లూరి జిల్లా/హుకుంపేట, (విశాఖ సమాచారమ్): హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాలని బీజేపీఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొంగి మత్స్య కొండ బాబు కరక పుట్టు గ్రామస్థులకు పిలుపు నిచ్చారు, శుక్రవారం మెరక చింత పంచాయతీ, కరక పుట్టు గ్రామస్థుల ఆహ్వానం మేరకు శ్రీ సీతా రాముల వారి విగ్రహావిష్కరణ కార్యక్రమం లో వారు పాల్గొన్నారు, అనంతరం అయన మాట్లాడుతూ గ్రామ పెద్ద, మాజీ ఉప సర్పంచ్ పాడి బాలన్న ను గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, హిందూ ధర్మ రక్షణ కోసం తన పెన్షన్ డబ్బులను కొంచెం కొంచెం గా కూడ బెట్టి పంచాయతీ లోని రెండు మూడు గ్రామాల్లో ఆలయాలను నిర్మించారాని అన్నారు, అలాగే ఈ రోజు కరక పుట్టు గ్రామం లో కూడ శ్రీ సీతా రాముల వారి ఆలయం ను నిర్మించి అయన జన్మ ధన్యం చేసుకున్నారని కొనియాడారు, ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత పాడి బాలన్న దంపతులకు సమర శత సేవా పౌండేషన్ హుకుంపేట మండల కన్వీనర్ బర్లు కొండ బాబు తో కలిసి అయన సన్మానించారు,చిన్న పిల్లలకు ఇప్పటినుంచే రామాయణ, భాగవతం వంటి గ్రంధాలను చదివించేల ప్రోత్సహించాలని మహాత్మా కోరారు,హిందూ గ్రంధాలను చదవటం మూలాన బాష పైన పట్టు,జీవన నైపుణ్యాలు వంటి విషయాలను నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. సర్వేజనా సుఖినో భవంతు అనే ఏకైక ధర్మం హిందూ ధర్మమే అని అన్నారు,ఈ కార్యక్రమంలో సమర శత సేవా పౌండేషన్ హుకుంపేట మండల కన్వీనర్ బర్లు కొండ బాబు, టీబీపీ మండల నాయకులు వలసనైని బాలన్న,కొర్ల నాగరాజు, మెరక చింత ఉపసర్పంచ్ నైని బొంజు బాబు,టీడీపీ యువ నాయకులు పట్టబోయిని శంకర్ నాయుడు,వంతల రామారావు,బాకురు జోగి రాజు తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల లబ్ధి కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): సమాజంలో అట్టడుగున జీవిస్తున్న ప్రజల లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మార్వో ఎస్.రాణిఅమ్మాజి,ఎంపీడీఓ అప్పలనాయుడు, ఎంపీపీ బోడెపు గోవింద్ లు అన్నారు. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని స్వయంగా కలుసుకొని అనుభవాలను తెలుసుకోవడం, అర్హులై ఉండి ఇంకా లబ్ధి పొందని వారితో దరఖాస్తు చేయించే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. శుక్రవారం నాడు మండలంలో రుక్మిణిపురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రని ఎమ్మార్వో, ఎంపీపీలు ప్రారంభించారు. తొలుత వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్య తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని వారు సందర్శించి లబ్ధిదారులతో సంభాషించారు. అనంతరం జరిగిన సభలో ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్ యోజన, స్వచ్ఛభారత్, పీఎం స్వానిధి, ఉచిత రేషన్ బియ్యం పంపిణీ, పెన్షన్లు వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరణం సత్తిబాబు, సచివాలయ సిబ్బంది, నాయకులు ప్రసాద్, లోవరాజు, మండలాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 02-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. పంచమి సా. 04.34
నక్షత్రం : పుష్యమి రా. 07.02
వర్జ్యం : లేదు

అపోహలు తొలగిద్దాం అవగాహన పెంచుకొందాం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు పట్టణంలో గల స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఐ సి టి సి, సమిద ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సాయికుమారి, జూనియర్ సివిల్ జడ్జి పి. స్వాతి భవాని,అడిషనల్ జ్యూడిషల్ వీర రాఘవేంద్రరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఎ.సాయికుమారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తత, అవగాహన ఎంతో అవసరమన్నారు. అనంతరం వ్యాధి గ్రస్తులకు పండ్లు, కూరగాయలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ జి పి డి. వెంకటరావు, ప్యానెల్ అడ్వకేట్ బి. హరిశంకర్, పి.వి రమణ, సూపరింటెండెంట్ డాక్టర్ సుభాష్, స్టాఫ్ నర్స్ లు,ఎ ఆర్ టి కౌన్సిలర్ హసీనా, సమిద ఎన్జీవో సిబ్బంది,టి.బి సిబ్బంది, ఆశ వర్కర్స్, శానిటేషన్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

సాధికార యాత్రే ఎన్నికల శంఖారావం కావాలి

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో త్వరలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభ వచ్చే ఎన్నికలకు శంఖారావం కావాలని, ఇక్కడి నుంచే వైసిపి తొలి విజయం నమోదు చేయాలని స్థానికఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం చోడవరం మండలప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఈ బస్సు యాత్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా తీసుకున్నారని చెప్పారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి : కమీషనర్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఇంటి,ఖాళీ స్థలం,నీటి పన్నులను ఈ నెల 31వ తారీఖు లోపు అపరాధ రుసుం లేకుండా ప్రజలు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ కె.ఎస్. కొండలరావు శుక్రవారంనాడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.పన్నులను తమ వార్డు సచివాలయంలో ఆన్లైన్ ద్వారా గాని, మున్సిపల్ కార్యాలయంలో నిర్వాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు చెల్లించవచ్చని,సెలవు దినములలో కూడా తెరిచి ఉండునని తెలిపారు.

తెలుగు సినీ మార్గ దర్శకుడు' నాగిరెడ్డి జయంతి .(డిసెంబర్ 2)

బి నాగిరెడ్డి గా పేరు బడ్డ బొమ్మిరెడ్డి నాగిరెడ్డి ఓ ఎస్ టి ఆర్, ఓ పద్మనాభం, ఓ సూర్యకాంతం నీ...మహాసాధ్వత నటులుగా తీర్చిదిద్ది.... మాయాబజార్, పాతాళ భైరవి, గుండమ్మ కథ వంటి ఉత్తమ కళా ఖండాలు నిర్మించి తెలుగు చలన చిత్ర పరిశ్రమను నడిపించి...తెలుగు వెండి తెరను తనదైన శైలిలో సుసంపన్నం చేసిన దర్శకులు వీరు. వీరు 1912 డిసెంబర్ 2 న కడప లో జన్మించారు. విద్యార్థిగా పురాణ కథలు వీరి జీవితాన్ని ప్రభావితం చేశాయి. చెన్నైలో విద్యను ఆపేసి కుటుంబం వ్యాపారం చేపట్టారు.అది యుద్ధకాలంలో దెబ్బతిన్నది. ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభించారు. వీరికి చక్రపాణి తో స్నేహం కుదిరి 'చందమామ' పత్రిక ప్రారంభించారు. 'విజయా' చిత్ర సంస్థ ప్రారంభించి సినిమా నిర్మాణ రంగంలోకి దిగారు. ఎలాంటి కథనైనా తన స్వజనాత్మక శైలితో సినేరియో రాసుకునేవారు. 1954 లో మొదట 'చంద్రహారం' సినిమా ప్రారంభించారు. ఆ తరువాత తీసిన మిస్సమ్మ, మాయాబజార్, అప్పు చేసి పప్పు కూడు, గుండమ్మకథ మొదలగు చిత్రాలు విజయా వారి కీర్తి ప్రతిష్టలు పెంచాయి. మరెన్నో సినిమాలు తీసిన వీరికి మిత్రుడు చక్రపాణి మరణం తర్వాత చిత్ర సీమ పై ఆసక్తి తగ్గింది. వీరికి 1987లో భారత ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు నిచ్చి సత్కరించింది. ఎన్నో పదవులు, అవార్డ్ లు పొందిన బి ఎన్ రెడ్డి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ఈయన ఫిబ్రవరి 25 న కన్నుమూశారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ల. 9490833108.

విశాఖ సమాచారమ్

శనివారం 02-12-2023

గోమాతకు ఆహారం

హిందూ సంప్రదాయంలో గోవుకి ఉన్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. గోవుని మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తాము. అటువంటి గోవుకి ఎటువంటి ఆహారం పెడితే ఎలాంటి ఫలితం వస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

హిందువులకి గోవులతో ఉన్న అవినాభావ సంబంధం ఎంతో గొప్పది. గోవుని భగవంతుని స్వరూపంగా భావించి దానికి పూజలు కూడా చేస్తాము. అయితే ఈ గోవులకి కొన్ని ఆహార పదార్థాలని తినిపించడం వలన చాలా మంచి జరుగుతుంది అని చెప్తున్నారు పండితులు అవేమిటో ఇప్పుడు చూద్దాం.

గోమాతకి నానబెట్టిన శనగలను తినిపిస్తే ఆధ్యాత్మిక చింతన కలుగుతుంది. ఎవరైనా శత్రువులు ఉంటే గోమాతకి దోసకాయలను ఆహారంగా పెట్టండి. దీనివలన శత్రు నివారణ జరుగుతుంది. బాగా అప్పులు ఉన్నవారు నానబెట్టిన కందులను గోమాతకు తినిపించండం వలన రుణవిముక్తి చెందుతారు.

నిత్యం కుటుంబ సభ్యులకు గొడవలు పడుతూ ఉండేవారు నానబెట్టిన పచ్చిశనగలను గోవులకి తినిపించడం వలన మంచి ఫలితం ఉంటుంది. అలాగే పిల్లలు విద్యారంగంలో ఎదగాలని కోరుకునే తల్లిదండ్రులు గోమాతలకు నానబెట్టిన పొట్టు పెసరపప్పును తినిపించాల్సి ఉంటుంది.

అలాగే గోమాతకి నానబెట్టిన భాయ పెసరపప్పు పెడితే ఇంద్రియ నిగ్రహం కలుగుతుంది. అలాగే ఉద్యోగం రాకుండా ఉన్నవారు, ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్న వారు గోమాతకి గోధుమపిండి, బెల్లము కలిపి పెట్టడం వలన మంచి ఫలితం వస్తుంది.అలాగే వివాహం కాని వారు గోమాతకి టమాటాలను తినిపిస్తే మంచి ఫలితం వస్తుంది. త్వరలోనే వివాహం కుదురుతుంది. గోమాతకి నానబెట్టిన మినుములు పెడితే ఆత్మవిశ్వాసం లభిస్తుంది. గోమాతకి బీట్రూట్, పాలకూర తినిపించిన ధనవంతులవుతారు. నానబెట్టిన గోధుములు పెడితే కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. నానబెట్టిన బొబ్బర్లు గోమాతకు పెట్టడం వలన ధనాభివృద్ధి కలుగుతుంది,నానబెట్టిన ఉలవలు ఆహారంగా పెడితే..

వృత్తిలో నిలకడ లభించి సమాజంలో మంచి పేరు వస్తుంది. కొంచెం నీటిలో కలిపిన బియ్యం పిండిని గోమాతకు తినిపిస్తే ప్రశాంతత లభిస్తుంది. ఇంట్లో ఎలాంటి గొడవలు జరగకుండా ఉంటాయి. అలాగే నానబెట్టిన కందులని తినిపించడం వలన కోపం ఎక్కువగా ఉన్న వ్యక్తులకు కోపం తగ్గి ప్రశాంతంగా మెలుగుతారు.

రికార్డు స్థాయిలో ఎస్సీ రైల్వే సరుకు రవాణా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏప్రిల్-నవంబర్ 2023 వరకు గత సంవత్సరం 978.724 ఎం .టి లోడింగ్‌కు భారతీయ రైల్వేలు మొత్తంగా 1015.669 ఎం .టి సరుకు రవాణాను సాధించాయి, ఇదే కాలానికి గత సంవత్సరం లోడింగ్ కంటే సుమారుగా 36.945 ఎం .టి మెరుగుపడింది. రైల్వేలు గత ఏడాదితో పోలిస్తే రూ. 105905.1 కోట్ల నుంచి రూ. 110007.5 కోట్లు ఆర్జించాయి, ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే సుమారు రూ. 4102.445 కోట్ల ఆదాయం అధికం

నవంబర్ 2023 నెలలో, నవంబరు 2022లో 123.088 ఎం .టి లోడింగ్‌కు పోలిస్తే 128.419 ఎం .టి యొక్క సంస్థాగతంగా సరకు రవాణా సాధించబడింది, ఇది గత సంవత్సరం కంటే దాదాపు 4.33% మెరుగుదల. సరకు ఆదాయం రూ. నవంబర్ 2022లో రూ. 13559.83 కోట్ల సరుకు రవాణా ఆదాయాని పోలిస్తే నవంబర్ 2023లో 14077.94 కోట్లను సాధించారు, తద్వారా గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 3.82% మెరుగుదల చూపబడింది.

భారతీయ రైల్వేలు బొగ్గులో 65.48 ఎం .టి , ఐరన్ ఓర్‌లో 14.99 ఎం .టి , పిగ్ ఐరన్ మరియు ఫినిష్డ్ స్టీల్‌లో 5.25 ఎం .టి , సిమెంట్‌లో 5.58ఎం .టి (క్లింకర్ మినహా), 4.61 ఎం .టి క్లింకర్‌లో, 3.82 ఎం .టి ఫుడ్‌గ్రాన్స్‌లోఎం టి, 5.9 ఇజిజర్ ఫటిలేర్ 5. నవంబర్, 2023లో మినరల్ ఆయిల్‌లో 4.176 ఎం టి , కంటైనర్‌లలో 6.91 ఎం టి మరియు బ్యాలెన్స్ ఇతర వస్తువులలో 8.59 ఎం టి.సరకు రవాణా చేసింది .

"హంగ్రీ ఫర్ కార్గో" అనే సూత్రాన్ని అనుసరించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అలాగే పోటీ ధరలకు సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి భారతీయ రైల్వే నిరంతర ప్రయత్నాలు చేసింది. చురుకైన పాలసీ మేకింగ్ ద్వారా బ్యాకప్ చేయబడిన కస్టమర్ సెంట్రిక్ విధానం మరియు బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ల పని ద్వార ఈ ముఖ్యమైన విజయాన్ని సాధించడంలో రైల్వేకి సహాయపడింది.

బస్సు యాత్ర జయప్రదం చేయండి

చోడవరం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ ఐదో తేదీన చోడవరం నియోజకవర్గం పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం వడ్డాది జంక్షన్ లో నిర్వహించ తలపెట్టిన వైఎస్ఆర్సిపి బస్సుయాత్ర విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కళ్ళధర్మ శ్రీ విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి చోడవరం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని బస్సు యాత్ర గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

రోడ్డు కి ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ మెడివాడ గ్రామం నుండి బాధంపాడు గ్రామం వరకు రోడ్డు కి అనుకొని ఉన్న పిచ్చి మొక్కలు ఈరోజు రావికమతం ఎస్ఐ ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో తొలగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాహనాలు నడిపే వ్యక్తులు కి రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఉండటం తో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారణ చర్యలో భాగం గా ఈ కార్యక్రమం చేసినట్లు అయన తెలిపారు.

ఈ నెల 5 న వడ్డాదిలో సామాజిక సాధికార బస్సు యాత్ర

చోడవరం, (విశాఖ సమాచారమ్): సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈనెల 5వ తేదీన వడ్డాది జంక్షన్ కూడలి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి జగనన్నను మళ్ళీ సీఎం చేసేందుకు కృషి చేయాలి అన్నారు.

స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘం సమావేశ మందిరములో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పొందుపరిచిన అజెండాలో 25 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 09 అంశాలు పొందుపరచగా మొత్తం గా 34 అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించి అన్ని అంశాలను అమోదించడమైనదని అమె తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.664.3 లక్షల అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు అదనపు కార్మికులను తాత్కాలికంగా సేవలు వినియోగించుకొనుటకు, ఇతర కార్యక్రమముల కొరకు సుమారు రూ.97.82 లక్షలు, యు.సి.డి విభాగమునకు సంబందించి ఎకో పైబాగ్ కార్యక్రమముల సామాగ్రి సప్లై కొరకు 3.88 లక్షలు మొదలైన అంశాలతో కలిపి మొత్తం 34 అంశాలను సభ్యులు అమోదించడమైనదన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పి.డి.యు.సి.డి కె.వి.పాపు నాయుడు, కార్యదర్శి పి.నల్లనయ్య, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజ్, మత్స్యరాజు, రమణమూర్తి, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. జయశ్రీ కరిష్మా మాట్లాడుతూ ప్రజలలో కాలక్రమేన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలగడం వలన ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చాలా వరకు తగ్గిందని, లైంగికేతర సంబంధాల వలన కలుషిత రక్తం, సూదులు వల్ల హెచ్.ఐ.వి వైరస్ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి కి క్రమ క్రమముగా వ్యాధి నిరోధక శక్తి తగ్గి ఎయిడ్స్ గా రూపాంతరం చెంది మనిషి చనిపోవడం జరుగుతుందని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఈ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని, వ్యాధి సోకిన వ్యక్తి లో వైరస్ విజృంభించకుండ, వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి(ఏ. ఆర్. టి) యాంటీ రెట్రా వైరల్ థెరపీ చికిత్స విధానం ఇటీవలే అమల్లోకి వచ్చిందనీ అన్నారు. తద్వార మనిషి ఆయు ప్రమాణాన్ని పెంచవచ్చునని అమె తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్. హారిక, డాక్టర్. యేసు ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్ సాయిరాం, పీ.హెచ్.ఎన్. జానకి రామన్, ఫార్మసిస్ట్ విజయకుమారి, ఎల్ టి అనుపూర్ణేశ్వరి, ఏ.ఎన్.ఎం. లు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసిన జగనన్నా రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భవన నిర్మాణరంగం కార్మికులుబోర్డు నిర్వీర్యం చేసి కార్మికులు సంక్షేమ పథకాలు తుట్లు పొడిచిన జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలనిఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ పిలుపునిచ్చారు.

శుక్రవారం మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన కార్మికుల సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ తండ్రిని మించినతనయుడుగా ఉంటానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి తండ్రి పెట్టిన పథకానికి తూట్లు పొడిచి రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికుల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 దేశవ్యాప్తంగా అమలవుతున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బోర్డును తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. కార్మికుల నుంచి సంక్షేమ బోర్డులో సభ్యత్వం పేరుతో, భవన నిర్మాణ యజమానుల నుంచి సెస్ పేరుతో వసూలు చేస్తున్న వేల కోట్ల నిధులను అత్త సొమ్ము అల్లుడు దానం లాగా జీవో నంబర్ 17 ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు, ఇతర ప్రయోజనాలకు మళ్లించుకుంటున్న జగన్ ప్రభుత్వం కష్టజీవుల పక్షపాతిని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న సుమారు 53 వేల క్లెయిమ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దారి మళ్లించిన రూ.1,200 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు జాను వేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మిక నిధులను వారి ప్రయోజన కోసం ఖర్చు పెట్టాలనిడిమాండ్ చేశారు, సమావేశం లో గ్రామ సంఘం అధ్యక్షులు చిన్ని. చిన్న, నాయకులు ఉప్పిలి. సత్తిబాబు, మారేడు పూడి. సత్యనారాయణ, సి. హెచ్. అప్పలరాజు,చలం శెట్టి. రమణ, ఉప్పిలి. ఆదినారాయణ,గుళివిందాల రామునాయుడు, పాల్గొన్నారు.

వడ్డాదిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

చోడవరం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం చోడవరం నియోజకవర్గం బుచ్చయ్య పేట మండలం వడ్డాది గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి సంఘ సభ్యులు ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సిరం శెట్టి శ్రీరామమూర్తి, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మహాదేవుని కొలిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం కోటవీధి నందు స్వయంభు గా వెలసిన శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయములో స్వామి వారి జన్మనక్షత్రం ఆరుద్ర సందర్భంగా చైర్మన్ అళ్ల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మహాన్యాసక రుద్రాభిషేకము లు జరిగినవి, ఈ పూజా కార్యక్రమము పేరూరి నారాయణ రావు అర్చకత్వములో జరగగా పూజలో 200 మంది దంపతులు పాల్గొన్నారు, ఈ పూజా కార్యక్రమము చైర్మన్ అళ్ల దంపతులు మగవారికి కండువాలు ఆడవారికి జాకెట్టు ముక్కలు అందజేసి కార్యక్రమము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏటా ఒకసారి వచ్చే ఈ కార్తిక మాసము నందు స్వామి వారి జన్మనక్షత్రమున ఇలా మహాన్యాసక రుద్రాభిషేకము లో పాల్గొనటం వలన సకల పాపములు హరించుకుపోతాయన్నారు, ఈ మహాన్యాసక రుద్రాభిషేకము వలన మనిషికి సంపద కన్నా ముఖ్యమైన మోక్ష మార్గము లభిస్తుందన్నారు, భక్తి భావము పెరిగి ఆధ్యాత్మిక చింతనలో హర హర మహాదేవ అని కొలిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ ధర్మకర్తలు కొణతాల కృష్ణం రాజు, వాసుపల్లి తాతయ్యలు, కంజ్రేగుల రాము, కొణతాల అప్పాజీ త్రినాథరావు, సింగంపల్లి రాజేశ్వరి నాగరాజు, మెళిపాక దుర్గ ఈశ్వర రావు లు పాల్గొన్నారు.

ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా మురళీమోహన్

విజయనగరం: ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా ఎం. మురళీమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జెడ్‌ఎంగా పనిచేసిన యతిరాజు పదోన్నతి పొంది జిల్లానుంచి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జోనల్ మేనేజర్ గా నియమితులైన మురళీమోహన్, శుక్రవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు.

కన్నుల పండువగా సీతారామకళ్యాణం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాములకు కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనము, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎన్ఎన్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో పోస్టులకు ఆన్‌లైన్‌లో తాత్కాలిక మెరిట్ జాబితా

ప్రిన్సిపాల్ కె.పద్మలీల

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ వైద్య కళాశాలలో ఐదు విభాగాల్లో పలు పోస్టుల్లో నియామకాలకు సంబంధించిన మెరిట్ జాబితాను ఆన్ లైన్‌లో విజయనగరం జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మలీల వెల్లడించారు. వైద్య విద్యాశాఖ డైరక్టర్, జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 20 విభాగాల్లో 63 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా సైకియాట్రీ సోషల్ వర్కర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్, కార్డియాలజీ టెక్నిషియన్, క్లినికల్ సైకాలజిస్ట్, చైల్డ్ సైకాలిస్ట్ తదితర ఐదు విభాగాలకు సంబంధించి ప్రాథమిక్ మెరిట్ జాబితాలను http://vizianagaram.ap.gov.in లేదా http://viziana-garam.nic.in తదితర వెబ్‌సైట్‌లలో పరిశీలించవచ్చునన్నారు.

ఈ జాబితాలపై అభ్యంతరాలు వున్నట్లయితే ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, విజయనగరం వారికి డిసెంబరు 4వ తేదీలోగా కళాశాల పనిదినాల్లో ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5 గంటలలోగా తెలియజేవచ్చని పేర్కొన్నారు.

కలిసి రండి.. చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అందరూ పెద్ద మనసుతో ముందుకు రావాలని, గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా సంజీవని సంక్షేమ నిధికి విరాళాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పిలుపునిచ్చారు. ఎయిడ్స్ దే సందర్భంగా వైద్యారోగ్య, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున భాగస్వామ్యమయ్యారు. చిన్నారులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలు, చిన్నతనంలోనే అనుకోని కారణాలతో ఎయిడ్స్ వాధికి గురైన చిన్నారులు, భవిత కేంద్రాల్లో వివిధ సమస్యలతో జీవనం సాగిస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపి, మానసిక స్థైర్యం కల్పించి ఉన్నత స్థానాలకు చేరుకునేలా తోడ్పాటు అందించాల్సిన నైతిక బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. గత ఏడాది తన పిలుపు అందుకొని చాలా మంది ఉద్యోగులు ముందుకు వచ్చి విరాళాలు అందించారని, రూ.17 లక్షలు సమకూరాయని, వాటితో ఎంతో మందికి వివిధ రూపాల్లో సహాయం అందించామని, 512 మందికి ఇన్సూరెన్స్ చేయించామని గుర్తు చేశారు. సాయమందించిన ఉద్యోగులందరికీ ఈ వేదిక నుంచి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ సారి జనవరి ఒకటో తారీఖున పుష్పగుచ్ఛాలకు బదులుగా ఆర్థిక విరాళాలు అందించి సేవల్లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఎయిడ్స్ డేను పురస్కరించుకొని ఇక్కడ తలపెట్టిన పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమానికి సీఎంఆర్ వాట్స్ ముందుకు వచ్చి రూ.6 లక్షలు సమకూర్చటం సంతోషదాయకమన్నారు. మిగిలిన రూ.4 లక్షలు దాతల నుంచి లేదా జిల్లా నిధుల నుంచి సమకూర్చి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఏడు రకాల వస్తువులతో కూడిన రూ.690 విలువ గల పౌష్టికాహార కిట్లను జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ చేతుల మీదుగా 116 మందికి అందజేశారు. వీటిని ప్రతి నెలా ఏడాది పాటు అందజేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం పలువురు బాధిత మహిళలకు కుట్టు మిషన్లు కూడా అందజేశారు.

చిన్నారులతో కలిసి కమ్యూనిటీ బ్రేక్ ఫాస్ట్

ఎయిడ్స్ డేను పురస్కరించుకొని వైద్యారోగ్య శాఖ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు, ఎయిడ్స్ బాధిత చిన్నారులతో కలిసి కలెక్టర్ కమ్యూనిటీ బ్రేక్ ఫాస్ట్ చేశారు. వారితో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాధిత చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడారు. దగ్గరకు తీసుకొని ఆలింగనం చేసుకున్నారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏం చదువుతున్నారు. ఎక్కడ చదువుకున్నారు తదితర విషయాలపై ఆరా తీశారు. వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. అన్ని విధాలుగా అండగా నిలుస్తామని, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మన్యూనతా భావానికి గురి కావొద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. చివరిగా వారితో కలిసి బృంద చిత్రం తీసుకున్నారు.

మిషన్ వాత్సల్య ద్వారా ఆర్థిక సాయం

వివిధ కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న అనాథలు, మానసిక, శారీరక వికలాంగులు, ఎయిడ్స్ బాధిత చిన్నారులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్నారుల వివరాలను సేకరించి నివేదిక అందించాలని సూచించారు. అర్హతల మేరకు వారికి రెండేళ్ల పాటు నెలకు రూ.4,000 అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

అవగాహన కల్పించి... నివారణకు చర్యలు చేపట్టాలి

ఎయిడ్స్ వ్యాధిపై అన్ని వయసుల వారిలోనూ విరివిగా అవగాహన కల్పించి నివారణ మార్గాలను సూచించాలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని, సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని హితవు పలికారు. ఒకవేళ అనుకోని రీతిలో గర్భిణులకు ఎయిడ్స్ వచ్చినా పిల్లలకు సోకకుండా వైద్య నిపుణుల సహాయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వాధి బారిన పడిన వారు ధైర్యంగా ఉండాలని, సకాలంలో మందులు వాడాలని చెప్పారు. ఈ వ్యాధిని నివారించేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. స్వీయ రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

కలెక్టరేట్ నుంచి సాగిన అవగాహన ర్యాలీ

ఎయిడ్స్ డేను పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద అవగాహన ర్యాలీని డీఎం %డి% హెచ్వో పి. జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చైతన్యం కల్పించారు. కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ఉత్సాహంగా సాగింది.

కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.పి. అశోక్ కుమార్, డీఎం & హెచ్వో పి. జగదీశ్వరరావు, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిర్వాహకులు, ఇతర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడా ప్రతిభ వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా

పాడేరు, (విశాఖ సమాచారమ్): యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.

పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించడంలో భాగంగా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలను ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులతో ఆడి శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ

ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా శ్రీకారం చుట్టిన మరో అద్భుత కార్యక్రమం ఆడదాం ఆంధ్రా అని అన్నారు. డిసెంబర్ 15 తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు దాదాపు 50 రోజులపాటు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు జరగబోతున్నాయని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా లో భాగంగా ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఈ ఐదు రకాల క్రీడలను ఇందులో ఆడుతున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయం వారిగా లిఆడదాం ఆంధ్రాలి కు రిజిస్ట్రేషన్లు జరిగాయని ఈనెల 15 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఇప్పటి వరకు పాడేరులో 508 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ లిఆడుదాం ఆంధ్రాలి కు అర్హులేనని పేర్కొన్నారు. ఏ ముఖ్యమంత్రి భారతదేశంలో క్రీడలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమం రూపొందించాలనే ఆలోచన కూడా ఎవరూ చేయలేకపోయారన్నారు. గిరిజన ప్రాంత యువత ఎక్కువగా వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలు ఆడుతూ ఉండడం చూస్తున్నామని వీరికి ఆడుదాం ఆంధ్రా ఓ సదావకాశమని చెప్పారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సంతోషాన్నిస్తాయని తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కు సంబంధించిన క్రీడా కిట్లు చాలా నాణ్యతతో కూడుకొని ఉన్నాయని ఇవి ప్రతి సచివాలయం వారిగా అందజేయబోతున్నట్లుగా ఆమె తెలిపారు. హుకుంపేటకు చెందిన రవళి అండర్లుల క్రికెట్ విభాగంలో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విషయాన్ని గుర్తు చేస్తూ అటువంటి ప్రతిభావంతులు అనేకమంది ఉన్నారని వారందరినీ వెలికి తీసేందుకు ఆడదాం ఆంధ్రా ఒక వేదిక అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్పోర్ట్స్ అథారిటీ వాటికి ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొన్నారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకలమ్మ , ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సీదరి మంగన్న దొర, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, సర్పంచ్ పొరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, జిల్లా పంచాయతీరాజ్ కమిటీ అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, జెసిఎస్ మండల కన్వీనర్ పలాసి కోటిబాబు, సర్పంచ్ లు వంతల రాంబాబు, సన్నిబాబు, వంతల బొంజి బాబు, పాంగి రాంబాబు, సొమిలి లక్ష్మణరావు, గిన్నెలు అప్పలకొండ బాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, కె నరసింహమూర్తి, దూనరి సన్యాసిరావు, మీనకుమారి, చిట్టెమ్మ , పలాసి రాజేశ్వరరావు, మందిరి సుబ్బమ్మ , వైఎస్ఆర్సిపి నాయకులు ఈశ్వరరావు, పలాసి రామారావు, లక్ష్మి కొండమ్మ, ఊర్వశి రాణి, నాగేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు.

యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టండి

విజయనగరం: పరిశ్రమలకు సకాలంలో అనుమతులు జారీ చేయడంతోపాటు, యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ది డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ & ఎక్స్‌పోర్ట్ ప్రొమోషన్ కమిటీ) సమావేశం కలెక్టరేట్ సమావేశమందిరంలో శుక్రవారం జరిగింది. జిల్లాలో కొత్త పరిశ్రమలు, పారిశ్రామిక వాడల స్థాపన విస్తరణకు ఉన్న అవకాశాలను, భూముల కేటాయింపు, ఇతర అంశాలపై ఈ సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ పిఎంఇజిపి పథకం క్రింద ఇప్పటివరకు అనుమతులు మంజూరు చేసిన యూనిట్లను వెంటనే ప్రారంభింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పరిశ్రమలు, ఎపిఐఐసి ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడల స్థాపనకు పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. కొత్తవలస మండలం బలిపుట్టం, రెల్లి, పెదరావుపల్లి, కంటకాపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత భూములను కేటాయించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే భూముల మ్యుటేషన్‌పైనా, వివిధ పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుపై చర్చించారు. కంటకాపల్లి క్లస్టర్, భోగాపురం మండలం దిబ్బపాలెంలో పాడై పోయిన పైప్‌లైన్ అంశం, పిఎంఇజిపి, ఆసుపత్రులు, ఆరోగ్య పరీక్షా కేంద్రాల సెంటర్‌కు స్థలం కేటాయింపు, బీమాలిలో మామిడి తాండ్ర తయారీ క్లస్టర్, షాపింగ్ మాల్స్‌లో అగ్నిప్రమాదాల నివారణ చర్యలు, డిపిఐఐ సర్వే, ఆర్సెలర్‌మిత్తల్‌లో ఎంఎస్ఎంఈ పార్క్, టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు, వివిధ పరిశ్రమలకు భూముల కేటాయింపు అంశం, భూముల స్థితిలో మార్పులు తదితర అంశాలపై చర్చించారు. భూ సంబంధిత అంశాలపై దృష్టి పెట్టి తగిన చర్యలను తీసుకోవాలని ఆర్‌డీఓలను ఆదేశించారు.

ఈ సమావేశంలో విజయనగరం ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ ఆర్.పాపారావు, డిడి నాగేశ్వరావు, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, పరిశ్రమల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లిలో 2 నుంచి టైలరింగ్, బ్యూటీ కేర్, కంప్యూటర్ ఉచిత శిక్షణా తరగతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ గౌరీ గ్రంథాలయం ఆధ్వర్యంలో జన శిక్షణా సంస్థాన్ సహకారంతో ఈ నెల 2 నుంచి టైలరింగ్ (డ్రెస్ మేకర్), బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ ఆపరేటర్ ఉచిత శిక్షణా తరగతులు జరగనున్నాయని గ్రంథాలయం కార్యదర్శి కాంజ్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నెలలు జరగనున్న శిక్షణా తరగతులు శ్రీ గౌరీ గ్రంథాలయంలో జరుగుతాయన్నారు. స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరుతో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో టైలరింగ్, బ్యూటీషియన్ (బ్యూటీ కేర్), కంప్యూటర్ తరగతులు ఒక బ్యాచుకు 20 మందికి మాత్రమే శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా కాలంలో కావల్సిన స్టేషనరీ, మెటీరియల్‌ను అందిస్తామన్నారు. శిక్షణకు హాజరు కాదలచిన అభ్యర్థులు ఆధార్ కార్డు నకలు, ఫోటో, దరఖాస్తును తీసుకురావాలన్నారు. పూర్తి వివరాలకు 9247166511 నెంబర్‌ను సంప్రదించాలని కాంజ్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో తెలిపారు.

ఒడిశాలో ఆగివున్న లారీని ఢీకొన్న జీపు... 8 మంది మృతి

ఒడిశాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కేంపుహార్ జిల్లాలోని బాలిబోడి జాతీయ రహదారి పక్కన శుక్రవారం ఉదయం ఓ ఘోర ప్రమాదం సంభవించింది. ఆగి ఉన్న లారీని ఓ జీపు ఢీకొనడంతో ఎనిమిది మంది అక్కడికక్కడే మరణించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. మరో 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాదం దాటికి జీపు ముందుభాగం నుజ్జునుజ్జు అయినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, వ్యాన్ డ్రైవర్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

గంజాం జిల్లాకు చెందిన రెండు కుటుంబ సభ్యులు కెంపుహార్ జిల్లాలోని ఘటగాడ్‌లో ఉన్న మాతా తారిణి ఆలయ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు పక్కన ఆగివున్న లారీని జీపు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద సమయంలో జీపులో 20 మంది ప్రయాణిస్తున్నారని పోలీసులు వివరించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. మాతా తారిణి ఆలయానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

వారంతా గంజాం జిల్లాలోని పొడమరి గ్రామానికి చెందినవారని పోలీసులు విచారణలో తేలింది. ఈ ప్రమాదంలో 8 మంది అక్కడిక్కడే మృతి చెందారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. గాయపడిన 12 మందిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని కటక్ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. మిగిలిన వారిని కెందుజార్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చేర్చించారు. మంచు కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల అంచనా. గాయపడిన వారిలో పలువురు మాజీ రాజ్యసభ సభ్యుడు రేణుబాల ప్రధాన్ బంధువులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

డిసెంబరు 24కూచిపూడి కళా వైభవం పేరుతో 7209 మంది కూచిపూడి కళాకారులతో భారీ నృత్య ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతరించి పోతున్న కళలను నేటి తరానికి పరిచయం చేసే ప్రక్రియలో భాగంగా కూచిపూడి కళా వైభవం పేరుతో 7209 మంది కూచిపూడి కళాకారులతో భారీ నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు తెలిపారు.శుక్రవారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత్ ఆర్ట్స్ అకాడెమీ,ఏబిసి ఫౌండేషన్ సంయుక్తంగా కూచిపూడి కళా వైభవం పేరిట గిన్నీస్ వరల్డ్ రికార్డ్ లో నమోదుకై 7209 మంది కళాకారులతో డిసెంబర్ 24న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో మహా బృంద నాట్య కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశ విదేశాల నుంచి పలువురు ప్రముఖ నాట్యాచార్యులు, కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమె తెలిపారు. అనంతరం ప్రముఖ నాట్యగురువులు,నాట్య కళాకారులు పసుమర్తి వెంకటరమణ, కన్నం వెంకట రమణారావు,విజయ వేణి,వసుధ మాగంటి, శిరీష, విజయ జ్యోతి, చందన, శోభ, సత్య, ఆదిత్య తదితరులతో కలిసి ఆమె కూచిపూడి కళా వైభవం గోడ పత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాట్యగురువులు పసుమర్తి వెంకటరమణ,కన్నం వెంకట రమణారావు లు కూచిపూడి నాట్య సంప్రదాయ పరిరక్షణ, పునరుద్ధరణ, ప్రాచుర్యానికి భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు లయన్ లలితారావు చేస్తున్న కృషిని కొనియాడారు.

12వ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదేశాల మేరకు నెయ్యిల పీదిలో ఉన్న 12వ సచివాలయం లో జరిగింది. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి తో పాటు లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాలు వాటి వివరాలు తెలియచేసే కార్యక్రమం, అనంతరం పిల్లా వారి పీధి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ఆంధ్ర ప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి అని విషయాన్ని ప్రజలకు వివరించారు.

84వ వార్డ్ ఇంచార్జ్ కోరుకొండ రాఘవ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు, జేసియస్ కన్వీనర్ మందపాటి జానకిరామరాజు 80, 81 వార్డ్ ల జేసీయస్ కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ అనకాపల్లి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్ జోనల్ కమిషనర్. ఏ వెంకటరమణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపిడివో దొర , వైసిపి నాయకులు మాధురి నాయుడు గాది సుజాత నారాయణరావు విల్లూరి శివనూరి, పలక సత్యనారాయణ దిమిలి సత్తిబాబు ఉమ్మిన పైడిరాజు, నాగులపల్లి పీర్రాజు వెంకటేశు శేషు కోన ఉమా, దొంక సత్తిబాబు, ఏలూరు కళ్యాణ్ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించిన పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కేవి మురళీకృష్ణ ఆదేశాల మేరకు గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జల్లూరు, బొద్దం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, కేడి పేట జూనియర్ కాలేజి విద్యార్థులకు మొబైల్ ప్రచార వాహనం ద్వారా ఇలా చట్టాలు వోక్స్ యాక్టివ్ ర్యాగింగ్ఈవ్ టీజింగ్ పట్ల పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు చేసిన తనిఖీల్లో గంజాయి బయటపడింది. గంజాయి అక్రమ రవాణా దారుల నుండి పోలీసులు గంజాయి స్వాధీన పరచుకున్నారు.

రోలుగుంట మండలం, నిండుగొండ గ్రామ జంక్షన్ వద్ద ఎస్సై ఎల్.నురేష్ రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద ఆటోను తనిఖీ చేయగా మూడు మూటల్లో గంజాయి లభ్యమయింది. ఆటోకు పైలెట్ గా వస్తున్న ఇద్దరు వ్యక్తులు స్కూటర్ ను విడిచిపెట్టి తప్పించుకుని పారిపోయారు. అక్రమ రవాణా కు పాల్పడుతున్న బాలుడిని జువెనైల్ హోమ్ కు తరలించి, 88 కేజిల గంజాయి, ఆటో మరియు స్కూటర్ లను స్వాధీనం చేసుకున్న రోలుగుంట పోలీసులు.

నాతవరం ఎస్సై ఎం.రామారావుకు రాబడిన సమాచారం మేరకు నాతవరం మండలం,వెదురుపర్తిగ్రామ జంక్షన్ వద్దకు రాగా 6గురు వ్యక్తులు పోలీసులు చూసి తప్పించుకునే క్రమంలో పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా 12 కేజిల గంజాయి లభ్యమయింది.

గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన నాతవరం పోలీసులు.నక్కపల్లి మండలం, కాగిత గ్రామ సమీపంలో ఎస్సై విభీషణరావు కు రాబడిన సమాచారం మేరకు సిబ్బంది పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రూ.3,100/- నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్న నక్కపల్లి పోలీసులు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 59 మందిపై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందిపై కేసులు నమోదు చేశారు.ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,01,082 మంది తో యాప్ను డౌన్లోడ్ చేయించగా, 2,13,619 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 18 కేసులు నమోదు చేసి, 16మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 17 లీటర్ల అక్రమ మద్యం, 18 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 1100 లీటర్ల బెల్లం పులుపును పోలీసులుధ్వంసం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

అనకాపల్లి/మాడుగుల, (విశాఖ సమాచారమ్): గ్రామీణ ప్రజలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన పెంచుకొని వాటిని ఉపయోగించుకోవాలని విఐఎస్ వై జిల్లా ఇన్చార్జి, కేంద్ర హెూంశాఖ అధికారి రాహుల్ మాలిక్ పిలుపు నిచ్చారు. మండలంలోని వీరవారాయణం గ్రామంలో ఏర్పాటుచేసిన వికసిత భారత సంకల్ప యాత్రలో ఆయన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాలిక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు, మహిళలు, చేతివృత్తుల వారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పిఎం కిసాన్, ఉజ్వల ఆవాస యోజన, జలజీవన మిషన్ మొదలైన పథకాలను ఉపయోగించుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. అధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ పీఎం కిసాన్, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భవ దీన దయాల్ కౌశల్ యోజన పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే వెంటనే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న కార్యక్రమాలను అర్హులైన వారందరూ ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా పరిషత్ సీఈవో పాలి నాయుడు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాయని చెప్పారు. అంతరం రాహుల్ మాలిక్ డ్రోన్ ను ప్రారంభించారు. డ్రోన్ ఏ విధంగా వ్యవసాయానికి ఉపయోగపడుతుందో అవగాహన కలిగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, నాబార్డ్ డీజీఎం సుమంత్ కుమార్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎ. హేమంత్, ద్వారా పీడీ ఈ. సందీప్, పి.డి. డిఆర్ డిఎ డైజి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణం)

ఇరుపదియవరేజు పారాయణము

నవమాధ్యాయము

పృథు చక్రవర్తి అడుగుతున్నాడు: 'దేవర్షీ! తులసిని స్థాపించి ఆ మండపంలోనే ముందుగా విష్ణుపూజ చేయాలని సెలవిచ్చావు. పైగా తులసిని 'హరిప్రియా విష్ణువల్లభా' వంటి పేరులతో సంబోధించావు. శ్రీవారికి అంతటి ప్రియకరమైన ఆ తులసి మహాత్మ్యాన్ని వినిపించు.

నారదుడు చెబుతున్నాడు 'శ్రద్ధగా విను. పూర్వమొకానొకసారి, ఇంద్రుడు సమస్త దేవతాప్రసన్నమేతుడై శివదర్శనార్థం కైలాసానికి వెళ్లాడు. ఆ సమయానికి శివుడు బేతాళ రూపియై వున్నాడు. భీత మహాదంష్ట్రా నేత్రాలతో మృత్యు భయంకరంగా వున్న ఆ స్వరూపాన్ని శివునిగా గుర్తించలేక 'ఈశ్వరుడు ఎక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు?' అంటూ ఆయననే ప్రశ్నించసాగాడు ఇంద్రుడు. కాని, ఆ పురుషోత్తముడు జవాబీయని కారణంగా 'నిన్ను శిక్షిస్తున్నాను. ఎవడు రక్షిస్తాడో చూస్తాను' అంటూ తన వజ్రాయుధంతో అతని కంఠ సీమపై కొట్టినాడు. ఆ దెబ్బకు ఆ భీకరాకారుడి కంఠం కమిలి నల్లనయ్యింది గాని ఇంద్రుడి వజ్రాయుధం మాత్రం బూడిదై పోయింది. అంతటితో ఆ భీషణమూర్తి నుండి వచ్చే తేజస్సు దేవేంద్రుణ్ణి కూడా దగ్ధం చేసేలా తోచడంతో, దేవగురువైన బృహస్పతి ఆ బేతాళ స్వరూపం శివుడేనని గ్రహించి, ఇంద్రుడి చేత అతనికి మ్రొక్కింది. తానీ విధంగా శాంతి స్తోత్రం చేశాడు. బృహస్పతి కృత బేతాళ శాంతి స్తోత్రం.

శ్లో ॥ నమో దేవాది దేవాయ త్ర్యంబకాయ కపర్దినే
త్రిపురఘ్నాయ శర్వాయ నమోఢ కనిమూఢనే ॥
శ్లో ॥ విరూపా యాదిరూపాయ బ్రహ్మరూపాయ శంభవే
యజ్ఞ విధ్వంసకర్త్రే యజ్ఞానాం ఫలదాయినే ॥
శ్లో ॥ కాలాంత కాలకాలాయ కాలభోగి ధరాయచ
నమో బ్రహ్మ శిరోహంత్రే, బ్రహ్మణ్యాయ నమో నమః ॥

బృహస్పతి ఈ విధంగా ప్రార్థించడంతో శాంతించిన శివుడు త్రిలోక నాశకమైన తన త్రినేత్రాగ్నిని ఉపసంహరించేందుకు నిశ్చయించి 'బృహస్పతీ! నా కోపం నుంచి ఇంద్రుణ్ణి బ్రతికించినందుకుగాను ఇక నుంచి నువ్వు 'జీవ' అనే పేరుతో ప్రఖ్యాతి పొందుతావు. నీ స్తోత్రం. నన్ను ముగ్ధుణ్ణి చేసింది. ఏదైనా వరం కోరుకో అన్నాడు. ఆ మాట మీద బృహస్పతి "హే శివా! నీకు నిజంగా సంతోషము కలిగితే మళ్లీ అడుగుతున్నాను త్రిదివేశుని త్రిలోకాలను కూడా నీ మూడో కంటి మంట నుంచి రక్షించు. నీ ఫాలాగ్ని జ్వాలలను శాంతింపజెయ్యి. ఇదే నా కోరిక' అన్నాడు.

సంతసించిన సాంబశివుడు 'వాచస్పతీ! నా మూడో కంటి నుండి వెలువరించిన అగ్ని వెనక్కి తీసుకోదగినది కాదని తెలుసుకో. అయినా నీ ప్రార్థనను మన్నించి, అగ్ని లోకదహనం చేయకుండా వుండేందుకుగాను సముద్రంలోనికి చిమ్మేస్తున్నాను' అని చెప్పాడు. చెప్పినట్లే చేశాడు శివుడు. ఆ అగ్ని గంగా సాగర సంగమనబడి బాలక రూపాన్ని ధరించింది. పుడుతూనే ఏడ్చింది, ఆ ఏడుపు ధ్వనికి స్వర్గాది సత్యలోక పర్యంతం చెవుడు పొందింది. ఆ రోదన వినిన బ్రహ్మ పరుగు పరుగున సముద్రుడి వద్దకు వచ్చి 'ఈ అద్భుత శిశువు ఎవరి పుత్రుడ'ని అడిగాడు. అందుకు సముద్రుడాయనకు నమస్కరించి 'గంగా సంగమంలో జన్మించాడు గనక ఇతను నా కుమారుడే. దయ చేసి వీనికి జాత కర్మాది సంస్కారాలను చేయు'మని కోరాడు. ఈ మాటలు జరిగే లోపలే ఆ కుర్రాడు బ్రహ్మ గడ్డాన్ని పట్టుకొని ఊగులాడసాగాడు. వాడి పట్టు నుంచి తన గెడ్డం వదిలించుకొనేందుకు బ్రహ్మకు కళ్లనిళ్ల పర్యంతమైంది. అందువల్ల విధాత 'ఓ సముద్రుడా నా కళ్ల నుంచి రాలి చిందిన నీటిని ధరించిన కారణంగా వీడు జలంధరుడనే పేర విఖ్యాతుడవుతాడు. సకల విద్యావేత్త, వీరుడూ అయి శివునిచే తప్ప ఇతరులకు వధించరాని వాడవుతాడు' అని దీవించి పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. ఆ జలంధరుడికీ, కాలనేమి కూతురైన బృందనిచ్చి పెళ్లి చేశారు. రూప, వయో, బలవిలాసుడైన జలంధరుడు బృందను భార్యగా గ్రహించి, దానవాచార్యుడయిన శుక్రుని సాహాయ్యంతో సముద్రము నుండి భూమిని ఆక్రమించి స్వర్గంలా పాలించసాగాడు.

నవమాధ్యాయస్సమాప్త:

దశమాధ్యాయము

నారదుడు చెబుతున్నాడు: పూర్వం దైవోపహతమై పాతాళాది లోకాలలో దాగిన దానవ బలమంతా ఇప్పుడు జలంధరుణ్ణి ఆశ్రయించి, నిర్భయంగా సంచరించసాగింది. ఆ జలంధరుడు ఒకనాడు శిరోహీనుడైన రాహువుని చూసి 'వీడికి తల లేదేమిటి?' అని ప్రశ్నించిన మీదట శుక్రుడు, గతంలో జరిగిన క్షీరసాగర మథనం అమృతపు పంపకం. ఆ సందర్భంగా విష్ణువతని తల తెగవేయడం- ఇత్యాదిగా గల ఇతిహాసమంతా చెప్పాడు. అంతా విన్న సముద్ర తనయుడైన జలంధరుడు -

మండిపడ్డాడు. తన తండ్రియైన సముద్రుని మథించడం పట్ల చాలా మథనపడ్డాడు. ఘన్యుడనే వాణ్ణి - దేవతల దగ్గర రాయబారిగా పంపాడు. వాడు ఇంద్రుడి వద్దకు వెళ్ళి 'నేను రాక్షస ప్రభువైన జలంధరుడి దూతను. ఆయన పంపిన త్రిముఖాన్ని విను- ఇంద్రా! నా తండ్రియైన సముద్రుని పర్వతంతో మథించి అపహరించిన రత్నాలను అన్నింటినీ వెంటనే నాకు అప్పగించు.'

అది విన్న అమరేంద్రుడు 'ఓ రాక్షసదూతా! గతంలో నాకు భయపడిన లోక కంటకాలయిన పర్వతాలనీ, నా శత్రువులయిన రాక్షసుల్నీ ఆ సముద్రుడు తన గర్భంలో దాచుకున్నాడు. అందువల్లనే సముద్రమథనం చేయాల్సి వచ్చింది. ఇప్పటి మీ రాజులాగానే గతంలో శంఖుడనే సముద్రనందనుడు కూడా అహంకరించి ప్రవర్తించి నా తమ్ముడైన ఉపేంద్రుని చేత వధించబడ్డాడు. కాబట్టి సముద్ర మథన కారణాన్నీ దైవతగణ తిరస్కృతికి లభించబోయే ఫలితాన్నీ కూడా మీ నాయకుడికి విన్నవించుకో...' అని చెప్పాడు. ఘన్యుడు జలంధరుడి దగ్గరకు వెళ్ళి మధువుడు చెప్పిన మాటలను వినిపించాడు. మండిపడ్డ జలంధరుడు - మరుక్షణమే స్వర్గంపై సమరం ప్రకటించాడు. శుంభ నిశుంభాది సైన్యాధిపతులతో సహా దేవతలపై దండెత్తాడు. ఉభయ సైన్యాలవారూ ముసల పరిఘ బాణగదాద్యాయుధాలతో పరస్పరం ప్రహరించుకున్నారు. రథ, గజ, తురగాదిక శవాలతోనూ, రక్తప్రవాహాలతోనూ రణరంగం నిండిపోయింది. రాక్షసగురువైన శుక్రుడు మరణించిన రాక్షసులందర్నీ 'మృత సంజీవనీ విద్యతో బ్రతికిస్తూండగా దేవ గురువైన బృహస్పతి అచేతనాలైన దేవ గణాలను, ద్రోణగిరి మీది దివ్యౌషధాలతో చైతన్యవంతం చేయసాగాడు. ఇది గ్రహించిన శుక్రుడు జలంధరుడికి చెప్పి ఆ ద్రోణగిరిని సముద్రములో పార వేయించాడు. ఎప్పుడయితే ద్రోణపర్వతం అదృశ్యమయిందో అప్పుడు బృహస్పతి, దేవతలను చూచి, 'ఓ దేవతలారా! ఈ జలంధరుడు ఈశ్వరాంశ సంభూతుడు గాబట్టి, మనకు జయింప శక్యం కాకుండా వున్నాడు. అందువల్ల ప్రస్తుతానికి ఎవరిదారిన వాళ్లు పారిపొండి' అని హెచ్చరించాడు. అది వినగానే భయార్తులైన దేవతలందరూ కూడా యుద్ధరంగం నుంచి పారిపోయి మేరుపర్వత గుహంతరాళాలను ఆశ్రయించారు. అంతటితో విజయాన్ని పొందిన జలంధరుడు ఇంద్రపదవిలో తాను పట్టాభిషిక్తుడై, శుంభ నిశుంభాదులను తన ప్రతినిధులుగా నిర్ణయించి పారిపోయిన దేవతలను బందీలను చేయడం కోసం కొంత సైన్యంతో ఆ మేరు పర్వతాన్ని సమీపించాడు.

తొమ్మిదీ, పదీ అధ్యాయములు

ఇరువదియన (బహుళ పంచమి) రేజు

పారాయణము సమాప్తము

డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే మీరు రోజూ తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి

డెంగ్యూలో, రోగి శరీరంలోని ప్లేట్‌లెట్స్ వేగంగా పడిపోతాయి. డెంగ్యూలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కూడా రోగి మరణానికి దారి తీస్తుంది. డెంగ్యూలో ప్లేట్‌లెట్స్‌ను పెంచే ఆహారపదార్థాలు తినడం ద్వారా రోగులు త్వరగా కోలుకుంటారు.

ఇది కాకుండా, మీరు డెంగ్యూ వ్యాధిలో నూనె మసాలాలు తినకపోతే, అది డెంగ్యూని మరింత తీవ్రతరం చేస్తుంది. మేము మీకు కొన్ని సులభమైన ఆయుర్వేద చిట్కాలను తెలియజేస్తున్నాము, వీటిని తీసుకోవడం ద్వారా మీరు డెంగ్యూ నుండి చాలా త్వరగా కోలుకోవచ్చు. డెంగ్యూ జ్వరం సమయంలో తినాల్సిన ఆహారాల జాబితాను ఇక్కడ చూద్దాం.

కొబ్బరి నీరు: డెంగ్యూ జ్వరంలో రోగి శరీరంలో నీటి కొరత లేకుండా చూడటం చాలా ముఖ్యం. డెంగ్యూ వ్యాధిలో కొబ్బరినీళ్లు తాగడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. దీన్ని తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది.

దానిమ్మ తినండి: దానిమ్మ రసం శరీరంలో బరన్ మరియు ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది. మీరు దీన్ని డెంగ్యూ జ్వరంలో తీసుకుంటే, ఇది ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడుతుంది మరియు డెంగ్యూ కారణంగా శరీరం యొక్క శక్తిని పునరుద్ధరిస్తుంది.

బొప్పాయి ఆకు రసం తాగండి: విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు బొప్పాయి ఆకులలో పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచవచ్చు.

పసుపు: క్రిమినాశక మరియు జీవక్రియ బూస్టర్ అయినందున, దీనిని డెంగ్యూ డైట్‌లో తప్పక చేర్చుకోవాలి.

నారింజ: ఆరెంజ్‌లో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఆరెంజ్ మరియు దాని రసం డెంగ్యూ చికిత్సలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

మేక పాలు: డెంగ్యూ జ్వరంలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో మేక పాలు చాలా ప్రభావవంతంగా పరిగణించబడతాయి. అందుకే మేక పాలు ఇవ్వండి.

అల్లం-వెల్లుల్లి తినండి: డెంగ్యూ విషయంలో, అల్లం తప్పనిసరిగా ఆహారంలో చేర్చబడుతుంది, ఎందుకంటే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ లక్షణాలు డెంగ్యూ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

ఉదయాన్నే ఈ లక్షణాలు ఎందుకో మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్ ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. క్యాన్సర్ అనేది శరీరంలోని కణాల అనియంత్రిత పెరుగుదలను సూచిస్తుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, పురుషులు మరియు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేసే నిర్దిష్ట క్యాన్సర్లు ఉన్నాయి. వాటిలో, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, పెద్దప్రేగు, కడుపు మరియు కాలేయ క్యాన్సర్లు పురుషులను ఎక్కువగా ప్రభావితం చేసే క్యాన్సర్లు. అదే సమయంలో, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తులు, గర్భాశయ మరియు థైరాయిడ్ క్యాన్సర్లు మహిళలను ప్రభావితం చేసే క్యాన్సర్లు.

కానీ పురుషులు మరియు మహిళలు ఇద్దరూ ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉన్నందున, ఈ రకమైన క్యాన్సర్తో చాలా జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే ప్రాణాలను కాపాడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ప్రజలను నిశ్శబ్దంగా చంపే వ్యాధి: ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలను ముందుగా గుర్తించడం చాలా కష్టం. ఎందుకంటే ఈ లక్షణాలన్నీ మనం రోజూ ఎదుర్కొనే సాధారణ ఆరోగ్య సమస్యల లక్షణాలతో సమానంగా ఉంటాయి.నిపుణుల ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది ఒక వ్యక్తిని నిశ్శబ్దంగా చంపగలదు మరియు దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు.

అందుకే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించడం కష్టం. మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించడం ప్రారంభించినప్పుడు మాత్రమే అది లక్షణాలను చూపడం ప్రారంభిస్తుంది. అయితే, ఊపిరితిత్తుల క్యాన్సర్ హెచ్చరిక సంకేతాలు ముందుగానే తెలిస్తే, చికిత్స చేయడం కొంచెం సులభం కాదా?

ఉదయం లక్షణాలు: ఎవరికైనా ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంటే, వారు ఉదయం నిద్రలేవగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను చూపుతుంది. అది మరియు ఆ లక్షణాలు ఉదయం లేవగానే కనిపిస్తాయి. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అది చాలా ఆధునాతన దశలో మాత్రమే నిర్ధారణ అవుతుంది. ఇప్పుడు ఉదయం పూట ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో చూద్దాం,

1. జ్వరం: ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న రోగులు తరచుగా జ్వరంతో ఉదయం మేల్కొంటారు. సాధారణంగా శరీరంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు జ్వరం వస్తుంది. మరియు ఉదయం పూట నిరంతరం జ్వరం అనిపిస్తే, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ఈ సందర్భంలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

2. విపరీతమైన చెమట: ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలలో ఒకటి నిద్రిస్తున్నప్పుడు వివరీతంగా చెమటలు పట్టడం మరియు ఉదయం మేల్కొన్న తర్వాత వివరీతమైన చెమటను అనుభవించడం.

ఎందుకంటే శరీరం వేడెక్కినప్పుడు, శరీరాన్ని చల్లబరచడానికి ఎక్కువ చెమట పడుతుంది. కాబట్టి మీరు ఎటువంటి కారణం లేకుండా ఈ రకమైన లక్షణాన్ని ఎదుర్కొంటుంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

3. నిరంతర పొడి దగ్గు: మీరు కఫం లేకుండా 3 వారాల కంటే ఎక్కువ పొడి దగ్గును అనుభవిస్తే, అది మంచి సంకేతం కాదు. ఇది ఇలా ఉంటే ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ కణాలు పెరుగుతున్నాయని అర్థం, వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్ల వచ్చే దగ్గు సాధారణంగా పొడి దగ్గు. డేటా ప్రకారం, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులలో కనీసం 65 శాతం మంది ఈ రకమైన పొడి దగ్గును కలిగి ఉన్నారు. కాబట్టి పొడి దగ్గును పెద్దగా పట్టించుకోకండి.

4. ఇనీ కఫం: ఊత్పత్తి ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క 4వ అతి ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. ఇది రక్తంతో కలిపిన మందపాటి శ్లేష్మం కూడా. కాబట్టి మీరు ఈ రకమైన లక్షణాలను ఎదుర్కొంటుంటే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.

పైన ఇవ్వబడిన నాలుగు లక్షణాలు ప్రాణాంతక ఊపిరితిత్తుల క్యాన్సర్ యొక్క హెచ్చరిక సంకేతాలు. మీరు ఉదయం నిద్రలేవగానే ఈ లక్షణాలు కనిపిస్తే, మీకు ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలి.

కళ్లకింద డార్క్ సర్కిల్స్ వస్తున్నాయా..!

కాస్త నిద్ర తక్కువైనా, తరచుగా పొన్లు, లాప్ టాప్ లు, ట్యాబులు, టీవీలు చూస్తూ ఉండడం వల్ల కళ్ల కింద డార్క్ సర్కిల్స్ వస్తుంటాయి. ఈ మధ్య కాలంలో అయితే చిన్నపిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ల వరకు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకం ఎక్కువ అయింది. దీంతో చాలా మందికి డార్క్ సర్కిల్స్ వస్తున్నాయి. వీటి వల్ల మొహం అంతా అందవికారంగా మారుతుంది. అలాగే అనారోగ్య సమస్యలు ఎక్కువైనా ఇలా కళ్లకింద నల్లని వలయాలు ఏర్పడతాయని నిపుణులు సూచిస్తున్నారు.

తగినంత నిద్రపోకపోవడం, నీరు తాగకపోవడం, కళ్లను తరచుగా రుద్దడం, జన్యూశాస్త్రీ కారణం అని చెప్పవచ్చు. నల్లని వలయాలకు కారణాలు తెలిస్తే వాటిని నివారించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమర్థవంతంగా చికిత్స చేసుకునేందుకు చక్కటి మార్గం లభించినట్లే. అందుకే మీ జీవన శైలిని మార్చుకుంటే కంటి కింది డార్క్ సర్కిల్స్ ను ఈజీగా తొలిగించుకోవచ్చు. కాబట్టి మీ జీవన శైలిలో మార్పులు చేసుకోవడం మరింత మంచిది. అలాగే ఈ చిట్కాలు పాటిస్తే కచ్చితంగా డార్క్ సర్కిల్స్ ను తగ్గించుకోవచ్చు.

కీరదోసతో డార్క్ సర్కిల్స్ కు చెక్: కళ్లకింది డార్క్ సర్కిల్స్ ను నివారించడంలో కీరదోస కీలక పాత్ర పోషిస్తుంది. కీరదోసకాయ మంచి ఆస్ట్రిజెంట్. అలాగే స్కిన్ టోనర్ కూడా. కీరదోసను స్లైస్ గా కట్ చేసు కళ్ల మీద పెట్టుకోవాలి. ఇలా రోజులో రెండు మూడు సార్లు పెట్టుకుంటూ ఉంటే కళ్లకు విశ్రాంతిని ఇచ్చి డార్క్ సర్కిల్స్ ను తగ్గిస్తుంది.

తరచుగా నీళ్లు తాగాలి: ప్రతి రోజూ శరీరానికి తగినంత నీటిని తాగడం వల్ల నల్లని వలయాలు ఎఫెక్ట్స్ గా తొలగిపోతాయి. కళ్ల కింద మచ్చలను నివారించడంలో సులభమైన రెమిడీ ఇది. ఇది మీ చర్మాన్ని హైడ్రేట్ లో ఉంచి డార్క్ సర్కిల్స్ తో పోరాడుతుంది. సత్వలితంగా మచ్చలు పోయి మొహం కాంతివంతంగా తయారు అవుతుంది.

తగినంత నిద్ర పోవాలి: చాలా మందికి సరిపడా నిద్రలేక కళ్ల కింద నల్లటి మచ్చలు వస్తుంటాయి. అయితే వీటిని తగ్గించుకోవాలి అనుకుంటే రోజుకు 7 నుంచి 8 గంటలు నిద్ర పోవాలి. నిద్ర బాగా పట్టేందుకు చేసుకోవాల్సిన అన్ని ఏర్పాట్లను చేసుకోవాలి. ముఖ్యంగా పొన్లు, లాప్ టాప్ లు వంటి వాటిని పక్కన పెట్టేయాలి. బెడ్ మీదకు వెళ్లాక నిద్ర తప్ప మరొకటి ఉండకూడదు.

టమోటోతో ఇలా ట్రై చేసి చూడండి: టమోటాల్లో చర్మం రంగును మరింత పెంచడానికి ఉపయోగపడే అనేక కారకాలు ఉంటాయి. అందుకే మీరు ఒక చెంచా టమోటా గుజ్జు, చెంచా నిమ్మరం మిక్స్ చేసి డార్క్ సర్కిల్స్ పై అప్లై చేయాలి. కొన్ని నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా నల్లటి వలయాలు త్వరలోనే మటుమాయం అయిపోతాయి.

బాదాం నూనెతో మసాజ్: బాదాం నూనె న్యాచురల్ ప్రాడక్ట్. ఇది చర్మ సౌందర్యాన్ని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. నల్లటి వలయాలు ఉన్న వాళ్లు. వీటిని తొలగించుకోవడానికి బాదాం నూనెతో తరచుగా మసాజ్ చేయాలి. కళ్ల చుట్టూ మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. రాత్రంతా నూనెను ఇలాగే ఉంచుకొని ఉదయమే గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తటి బట్టతో మొహం తుడుచుకోవాలి. వారం రోజులు ఇలా చేశారంటే మచ్చలు పోవడం గ్యారంటీ.

జుట్టు తెల్లబడకుండా ఉండటం మీ చేతుల్లోనే..

చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటం అనేది ఇటీవల కాలంలో సర్వసాధారణం అయింది. చాలామందిలో ఈ సమస్య కనిపిస్తోంది. ఒకసారి జుట్టు తెల్లబడ్డాకా చేయడానికి పెద్దగా ఏమీ ఉండదు కానీ తెల్ల జుట్టు రాకముందే లైఫ్ స్టైల్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కొన్ని ఉంటాయి. అవేంటి అనేది ఇప్పుడు చూద్దాం రండి.

మంచి పోషకాహారం : ప్రతీ రోజు విటమిన్స్, మినెరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, గ్రీన్ వెజిటేబుల్స్, సీడ్స్, నట్స్, చేపలు, జుట్టుకి మేలు చేసే పండ్లు తినాలి.

విటమిన్ బి12 : విటమిన్ బి12 అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. అవేంటంటే.. కోడి గుడ్లు, పాల ఉత్పత్తులు, పప్పు ధాన్యాలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. జుట్టు తెల్లబడటానికి విటమిన్ 12 లోపం అనేది ఒక ప్రధాన కారణం అనే విషయం తెలిసినదే.

మానసిక ఒత్తిడి : తీవ్రమైన ఒత్తిడి అనేది చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి ఒక కారణంగా నిపుణులు చెబుతుంటారు. అందుకే మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు మెడిటేషన్, యోగా చేయండి. లేదంటే డీప్‌గా శ్వాస తీసుకుంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి. ఏలైనంత వరకు రిలాక్స్ అవ్వడానికి ప్రయత్నించండి.

స్మోకింగ్ చేస్తున్నారా ? స్మోకింగ్ అనేది కేవలం గుండెపైనే కాదు.. చిన్న వయస్సులో జుట్టు తెల్లగా అవడానికి ముఖ్య కారణాల్లో ఇది కూడా ఒకటి. అందుకే పొగ తాగే అలవాటుకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

నీళ్లు ఎక్కువగా తాగాలి : నీళ్లు ఎక్కువగా తాగే అలవాటు చేసుకోవాలి. నీళ్లు తక్కువ తాగితే మీ తలపై మాడు పొడిబారిపోయి జుట్టు పెరుగుదలపై ప్రభావమే చూపడమే కాకుండా ఉన్న జుట్టును తెల్లగా మార్చుతుంది. అందుకే నీళు సమృద్ధిగా తాగాలి.

జుట్టుపై ప్రయోగాలు మానుకోవాలి : కొంతమందికి జుట్టుపై తరచుగా ప్రయోగాలు చేసే అలవాటు ఉంటుంది. జుట్టుకు కలర్ వేయడం, వేడి చేసి జుట్టును స్టైల్ గా వంగేలా చేయడం, అడ్డమైన రసాయనాలను జుట్టుకు పట్టించడం, గట్టిగా లాగిపెట్టి జుట్టు వేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవన్నీ మీ జుట్టును పెరగనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా సహజమైన రంగును కోల్పోయేలా చేస్తాయి అని మర్చిపోవద్దు.

సూర్య రశ్మి ప్రభావం : నేరుగా సూర్య రశ్మి తగిలినప్పుడు సోకే యూవీ కిరణాలు జుట్టును పాడు చేస్తాయి. అందుకే ఎండలో పని చేయాల్సి వచ్చినప్పుడు క్యాప్ ధరించడం లేదా జుట్టును ఏదైనా గుడ్డతో కవర్ చేసుకోవడం అలవాటు చేసుకోండి.

మాడుకు మసాజ్ : మాడుకు మసాజ్ చేసినప్పుడు బ్లడ్ సర్క్యూలేషన్ మెరుగుపడుతుంది. మాడులో రక్త ప్రసరణ సరిగ్గా ఉంటే, అది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది.

సహజ పద్ధతిలో హెయిర్ కేర్ : జుట్టుకు సహజ పద్ధతిలో సంరక్షణ తీసుకోవాలి. జుట్టుకు హాని చేసే రసాయనాలను జుట్టుకు ఉపయోగించొద్దు.

హెయిర్ కేర్ స్పెషలిస్టుని సంప్రదించండి : చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడటం, లేదా జుట్టు ఊడటం వంటి పరిణామాలు మీకు ఆందోళన కలిగిస్తున్నాయా.. అలాంటప్పుడు సొంత వైద్యంతో సమయం వృధా చేయకుండా హెయిర్ కేర్ స్పెషలిస్టుని సంప్రదించండి.

పుట్టగొడుగులతో ప్రయోజనాలే కాదు, ప్రాణాంతకం కూడా..

ఆరోగ్యానికి ప్రయోజనకరమైన పుట్టగొడుగుల్లో అధిక ఫైబర్, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇంకా వీటిల్లో విటమిన్ బి, డి, కాపర్, పొటాషియం, జరన్, సెలీనియం వంటివి కూడా సమృద్ధిగా ఉంటాయి.

ఈ కారణంగా పుట్టగొడుగుల ఎముకలను దృఢంగా చేయడంతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు బరువు తగ్గడంలో, కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

అయితే పుట్టగొడుగుల్లో పుష్కలంగా ఉన్నందున వీటిని మితంగా తీసుకోవడమే ఆరోగ్యానికి మంచింది. లేదంటే శరీరంలో పోషకాల అసమతుల్యత ఏర్పడి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. ఈ క్రమంలో ప్రాణాంతక పరిస్థితిగా కూడా పరిణమించవచ్చు. ఇంకా నిపుణులు ప్రకారం కొన్ని పుట్టగొడుగులలో రాఫినోస్, మన్నిటోల్ వంటి జీర్ణక్రియపై ఒత్తిడి పెంచే పిండి పదార్థాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులోకి ప్రవేశించి గ్యాస్ట్రిక్ సమస్యలు ఎదురయ్యేలా చేస్తాయి.

ఇంకా పుట్టగొడుగులను నిత్యం తీసుకునేవారిలో మానసిక ఆరోగ్యం స్థిమితంగా ఉండదని, వారు తరచూ భయం, ఆందోళనను ఎదుర్కొంటారని నిపుణులు చెబుతున్నారు.

అలాగే పుట్టగొడుగులను అమితంగా తీసుకోవడం వల్ల వికార, విపరీతమైన అవలింత సమస్యలు ఎదురవుతాయి.

కడుపులో, గుండెల్లో మంటగా ఉందా..

దాల్చినచెక్క ఆహారం రుచిని పెంచడంతోపాటు.. సువాసన అందించే మసాలాగా పేరుగాంచింది. అలాగే ఇది అధిక వేడి వల్ల కలిగే కడుపు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. మసాలా ఆహారాలు, అర్ధరాత్రి భోజనం, గ్యాస్ట్రిక్ అల్సర్ వంటి వివిధ కారకాలు కడుపులో వేడిని కలిగిస్తాయి. తనిఖీ చేయకుండా వదిలేస్తే, ఇది అసౌకర్యం, జీర్ణ సమస్యలకు దారితీస్తుంది.

దాల్చిన చెక్క ప్రత్యేకమైన లక్షణాలను కలిగి ఉంది. ఇది కడుపు వేడిని ఎదుర్కోవడానికి, మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి అద్భుతమైన ఆహారంగా చేస్తుంది. ఇది ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపించే సామర్థ్యం జీర్ణక్రియకు సహాయపడుతుంది. అలాగే గ్యాస్, ఆమ్లత్వం ఏర్పడకుండా చేస్తుంది. దాల్చిన చెక్క ప్రీబయోటిక్ లక్షణాలు ప్రయోజనకరమైన బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

దాల్చినచెక్క ప్రయోజనాలను పొందేందుకు ఆహారంలో చేర్చడానికి అనేక మార్గాలు ఉన్నాయి..

అల్లం-దాల్చిన చెక్క డికాషన్: గోరువెచ్చని నీటిలో అల్లం, దాల్చినచెక్క కలపండి. కడుపుని ఉపశమనం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

దాల్చినచెక్క టీ: బరువు తగ్గడంతో పాటు అపారమైన ఆరోగ్య ప్రయోజనాల కోసం సాధారణ టీకి బదులుగా డికాషన్ చేసిన దాల్చిన చెక్కను తాగండి.

దాల్చిన చెక్క పాన్‌కేకులు: దాల్చినచెక్క, గోధుమ పిండితో చేసిన ఆరోగ్యకరమైన పాన్‌కేకులను తయారు చేసుకొనిని తినవచ్చు.

దాల్చిన చెక్క కుకీలు: దాల్చిన చెక్క ఆధారిత కుక్కీలతో మీ టీ టైమ్‌ని హెల్తీగా చేసుకోండి.

మీ ఆహారంలో దాల్చిన చెక్కను చేర్చుకోవడం వల్ల కడుపు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెరుగైన జీర్ణక్రియ త్రేయస్సుకు దోహదం చేస్తుంది. కాబట్టి, దాల్చిన చెక్కను మీ ఆహారంలో చేర్చుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగడం సరైనదేనా?

మన శరీరానికి తాగునీరు ఎంత ముఖ్యమో మనందరికీ తెలుసు. అయితే తిన్న వెంటనే నీళ్లు తాగడం సరైనదా..?కదా? అది సరియైనదా తప్పా అనేది మీరు తిన్నదానిపై ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు తిన్న తర్వాత నీరు తాగటం ప్రయోజనకరంగా ఉంటుంది. పండ్లు, కూరగాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడానికి, టాక్సిన్స్ ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. పుష్కలంగా నీరు తాగడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ద్వారా మీ శరీరం అంతటా ఫైబర్‌ను తరలించడంలో సహాయపడుతుంది. మనం తినే ఆహారం ద్వారా మన శరీరానికి పోషకాలు అందడం ఖాయం. అయితే జామ, అరటి, యాపిల్ వంటి కొన్ని పండ్లను తిన్న వెంటనే నీళ్లు తాగకూడదంటున్నారు.

పిండి పదార్థాలు తిన్న వెంటనే నీరు తాగవద్దు: బ్రెడ్, పాస్తా, బంగాళదుంపలు వంటి పిండి పదార్థాలు తిన్న వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. భోజనంతో పాటు నీరు ఎక్కువగా తాగడం వల్ల కూడా అజీర్ణం ఏర్పడుతుంది. ఏది ఆరోగ్యానికి మంచిది కాదు.

హెవీ, స్పైసీ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం మానుకోండి: తిన్న వెంటనే చల్లటి నీరు తాగడం వల్ల జీర్ణక్రియపై హానికరమైన ప్రభావం ఉంటుంది. చల్లటి నీరు జీర్ణవ్యవస్థను పాక్ చేస్తుంది. ఇది జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. మీ శరీరం ఆహారం నుంచి పోషకాలను గ్రహించడం కష్టతరం చేస్తుంది. అందుకే మీరు చల్లటి నీరు తాగాలనుకుంటే భోజనం చేసిన అరగంట తర్వాత తాగండి.

హెవీ ఫుడ్ తిన్న తర్వాత హెర్బల్ టీ తాగాలి: మీరు మంచి జీర్ణక్రియ, హైడ్రేటెడ్ గా ఉండటానికి పరిష్కారం కోసం చూస్తున్నట్లయితే, మీరు భోజనం తర్వాత హెర్బల్ టీని తీసుకోవాలి. అల్లం, పుదీనా, చమోమిలే వంటింటి మూలికలతో చేసిన టీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. మంటను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. మీరు ఎంత హెవీగా, స్పైసీగా తిన్నా, వేడి వేడి హెర్బల్ టీ తాగడం వల్ల మీ శరీరం, మనస్సు ప్రశాంతంగా ఉంటాయి. అలాగే, ఇది జీర్ణక్రియ ప్రక్రియను చక్కగా ఉంచుతుంది .శరీరానికి విశ్రాంతి కూడా లభిస్తుంది.

గ్రీన్ మొబిలిటీపై ఎస్ఎఐసిమోటార్, జెఎస్డబ్లూ గ్రూప్ జాయింట్ వెంచర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎస్ఎఐసి మోటార్, దాదాపు 110 బిలియన్ల డాలర్ల వార్షిక ఆదాయం మరియు 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ !ఫార్చ్యూన్ 500 కంపెనీ మరియు విభిన్న వ్యాపారాలలో 23 బిలియన్ల డాలర్ల ఆదాయాలతో భారతదేశపు ప్రముఖ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన జెఎస్ డబ్లూ గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్లకి ప్రవేశించాయి.

భారతదేశంలో ఎంజి మోటార్ యొక్క ట్రాన్స్ఫర్మేషన్ మరియు వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజి కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్,ఎస్ఎఐసి మరియు పార్థ్ జిందాల్, జెఎస్డబ్లు గ్రూప్, షేర్ హోల్డర్ ఒప్పందం మరియు షేర్ కొనుగోలు, షేర్ సబ్స్క్రిప్షన్ ఒప్పందంపై సంతకం చేశారు.ఎస్ఎఐసి మోటార్ మరియు జెఎస్డబ్లూ గ్రూప్ ఆటోమొబైల్స్ మరియు కొత్త టెక్నాలజీ రంగంలో వనరులను ఒకచోట చేర్చడం ద్వారా వ్యూహాత్మక సినర్జీలను సృష్టిస్తాయి. జాయింట్ వెంచర్ స్థానిక సోర్సింగ్ను పెంపొందించడం, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం గ్రీన్ మొబిలిటీపై దృష్టి సారించి విస్తృత శ్రేణి వాహనాలను పరిచయం చేయడం వంటి పలు కొత్త కార్యక్రమాలను కూడా చేపట్టనుంది.

ఒప్పందం ప్రకారం, సంతకం చేసిన జెఎస్డబ్లూ భారతీయ జెవి కార్యకలాపాలలో 35% వాటాను కలిగి ఉంటుంది. ఎస్ఎఐసి భారతీయ వినియోగదారుపై తిరుగులేని దృష్టితో అద్భుతమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడానికి అధునాతన సాంకేతికత మరియు ఉత్పత్తులలో జాయింట్ వెంచర్కు మద్దతునిస్తూనే ఉంటుంది.

వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్,ఎస్ఎఐసి మోటార్ మాట్లాడుతూ "ఆటోమొబైల్ వ్యాపారం ఒక ప్రపంచ పరిశ్రమ, మరియు ఇతర సారూప్య పరిశ్రమల మాదిరిగానే, ప్రాప్యత మరియు సహకారం దాని ఆరోగ్యకరమైన వృద్ధికి కీలకం.ఎస్ఎఐసి ఎల్లప్పుడూ 'విన్-విన్ కోపరేషన్'

విధానానికి కట్టుబడి ఉంటుంది, అదే సమయంలో మా ప్రధాన సామర్థ్యాలను స్థిరంగా మెరుగుపరచడంతో పాటు మా ఉత్పత్తిఅమ్మకాల స్థాయిని విస్తరిస్తుంది. పెరుగుతున్న భారతీయ ఆటోమోటివ్ మార్కెట్లో, మా వినియోగదారుల కోసం గ్రీన్ మరియు చురుకైనమొబిలిటీ ఉత్పత్తులు మరియు సేవలను రూపొందించడంలో, మార్కెట్ అవకాశాలను చేజిక్కించుకోవడంలో, మా ఉత్పత్తుల యొక్కబ్రాండ్ ప్రభావాన్ని మరియు మార్కెట్ వాటాను నిరంతరం విస్తరించడంలో, భారతదేశంలో ఎంజి కోసం గొప్ప విజయాన్ని సాధించడంలో భాగస్వాములు ఇద్దరూ కలిసి ఉత్తమ అవిభక్తరణలను తీసుకురావడానికి కలిసి పని చేస్తారు."జెఎస్డబ్లూ గ్రూప్ నుండి పార్థ్ జిందాల్ ప్రకారం, "ఎస్ఎఐసి మోటార్ మా వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్పై దృష్టి సారించి భారతదేశంలో ఎంజి మోటార్ కార్యకలాపాలను అభివృద్ధి చేయడం మరియు మరింత గొప్పగా మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

గురుకుల పాఠశాలను సందర్శించిన దాడి రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మండలం తాళ్లపాలెంలో గల అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో గల తరగతి గదులు, లాబ్టబ్లు, అన్ని డిపార్టుమెంట్లను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, వసతులను, సమస్యలను ప్రిన్సిపల్ గ్రేసి ని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పాఠశాలలో గల నిరుపయోగంగా ఉన్న టాయిలెట్స్ ను రత్నాకర్ పరిశీలించారు. ఈ టాయిలెట్స్ ను ఎందుకు వినియోగించడంలేదని అడిగి తెలుసుకున్నారు. ఈ టాయ్లెట్లకు సంబంధించి వాడుక నీరు బయటకు పోయే దారి లేకపోవడం, ఉన్న సెప్టిక్ ట్యాంకును క్లీన్ చేసేందుకు అవకాశం లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని ప్రిన్సిపల్ వివరించారు. అలాగే గత నాలుగేళ్లుగా పాఠశాలకు ప్రతీఏటా ఇచ్చే మెయింటెనెన్స్ కు సంబంధించి 15వేల రూపాయలు కూడా రావడంలేదని, దీంతో చాకోపీస్‌లు కొనేందుకు, ఇతర అవసరాలకు కూడా మా ఉపాధ్యాయులమే చందాలు వేసుకొనే పరిస్థితులు ఉన్నాయని, అలాగే విద్యుత్ సరఫరా నిలిచిపోతే జనరేటర్‌లేక ఇబ్బందులున్నాయని వివరించారు. అనంతరం రత్నాకర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ కేవలం ఉద్యోగం సంపాదించడమే ధ్యేయంగా కాకుండా పదిమందికి మీరే పనికల్పించే స్థాయికి చేరుకొనేలా కష్టపడి చదివాలన్నారు. మంచి ర్యాంకులు సాధిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత విద్యనభ్యసించేందుకు అనేక అవకాశాలు కల్పిస్తున్నాయని, ఒక్క రూపాయికూడా మీకు భారంలేకుండా ఉచితంగా ఉన్నత విద్యనభ్యసించేందుకు ఎన్నో అవకాశాలు నేడు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరేందుకు మీరంతా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన స్టడీ మెటీరియల్, అవసరమైన పుస్తకాలు తన సొంత నిధులతో అందిస్తానని రత్నాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గ్రేసి, చిన్ని భాస్కరరావు, చిన్ని జనార్దనరావు, పిల్లి సుందరరావు, బాబూరావు,వేగి దొరబాబు, కొయిలాడ నాగు, దాడి కృష్ణ, బెజవాడ రాజు, డి.శ్రీనివాసరావు, ఉగ్గిన భాస్కరరావు, బొప్పా బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మెర్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వి. బాధితులు, ట్రాన్స్ జెండర్లతో సహపంక్తి భోజనం

విజయనగరం: హెచ్.ఐ.వి.బాధితులు, ట్రాన్స్ జెండర్ల పట్ల సమాజంలో వివక్షత పోగొట్టి వారు కూడా సమాజంలో ఇతరులతో సమాజంలో కలసి జీవించేందుకు అనువైన పరిస్థితులు ఏర్పరచే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని లెట్ కమ్యూనిటీస్ లీడ్ అనే నినాదంతో ఈ ఏడాది నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని హెచ్.ఐ.వి. బాధితులు, ట్రాన్స్‌జెండర్లతో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా క్షయ, కుష్ఠు, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.కె.రాణి, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్ తదితరులు పాల్గొని వారితో కలసి భోజనం చేశారు. యీ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ. వారందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వారూ ఒక భాగమే, వారికి సమాజం తోడ్పాటు వుంటుందని చెప్పేందుకే యీ ప్రయత్నం చేశామని, వారిలో ఆత్మ విశ్వాసం కల్పించేందుకు ఇది దోహదం చేస్తుందని డి.ఎం.హెచ్.ఓ. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.ఎన్.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఆర్.అచ్యుత కుమారి, పాజిటివ్ నెట్‌వర్క్ సంస్థ ప్రతినిధి పద్మ, ట్రాన్స్‌జెండర్ల సంఘం అధ్యక్షురాలు మీనాకుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహన, అప్రమత్తత ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరు అవగాహన అప్రమత్తత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ఎన్టీఆర్ అనుపత్రి ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ తగ్గు ముఖం పడుతూ చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. అయినప్పటికీ ప్రమాదకరమైన ఈ వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎయిడ్స్ పోగొట్టేందుకు చికిత్స లేదనీ మందులతో నియంత్రణ, వ్యాధి పురోగతిని ఆప వచ్చని చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితోపాటు సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధి వ్యాప్తికి వివిధ కారణాలు ఉన్నప్పటికీ విచ్చల విడి ప్రవర్తనల ద్వారా మాత్రమే 90% వ్యాధి సోకుతున్నట్లు పరిశోధనలో తెలిసిందన్నారు. 22-23 సంవత్సరంలో 0.06% ఉండగా ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 0.03% మాత్రమే ఉన్నట్లు పరీక్షల ద్వారా తెలిసిందన్నారు. (హెచ్ఐవి) హ్యూమన్ ఇమ్యూనో వైరస్ మీద ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది డిసెంబర్ 1 న ఎయిడ్స్ "డే" న జరుపుకుంటున్నట్లు చెప్పారు. రక్త మార్పిడి, అరక్షిత శృంగారం, వాడిన సిరంజీలు, సూదులు తిరిగి వాడడం మొదలైన వాటి వలన హెచ్ఐవి వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అంతకుముందు అందరి చేత ఎయిడ్స్ పై పోరాటానికి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థలు వైద్య సిబ్బంది పాల్గొన్న ర్యాలీ నెహ్రూ చౌక్ వరకు వెళ్లి తిరిగి వచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సుబ్బరాజు, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జ్యోతి డాక్టర్ సి. కిషోర్ కుమార్ డిఎల్ఓ పీకే బాలాజి ఏటీఆర్ ఎంఓ డాక్టర్ ప్రియదర్శిని ఆర్ ఎం ఓ లక్ష్మీ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థలు ఎస్ వి డి ఎస్ సమిధ సాతీ ఏఎంసీకే కేర్ వై ఆర్ సి కేర్ సిఎస్సి సంస్థలు లింక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలి

విజయనగరం: ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ మయూరి జంక్షన్, ఆర్ అండ్ బి జంక్షన్ మీదుగా జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం వరకు సాగింది.

ఈ సందర్భంగా జెసి మయూర్ అశోక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ముందుగా గుర్రింది, వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడితే, ఎయిడ్స్ ప్రాణాంతకం కాదని అన్నారు. జిల్లాలో 17 చోట్ల హెచ్ఐవి పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఎయిడ్స్ పరీక్షల ఫలితాలను రహస్యంగా ఉంచడం జరుగుతుందని, అందువల్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలో ఎస్.కోట, బొబ్బిలి, రాజాం ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇతర జిల్లాలతో పోలిస్తే, జిల్లాలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్య తక్కువేనని చెప్పారు. ఎయిడ్స్ నియంత్రణకు తీసుకున్న చర్యలు, అవగాహనా కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని జెసి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ కె.రాణి, ఇతర అధికారులు, సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విభిన్న ప్రతిభావంతుల టాలెంట్ షో



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇంటర్నేషనల్ డిజబిలిటీ డే ని పురస్కరించుకొని ఈరోజు రాంనగర్ లో ఉన్న లైన్స్ క్లబ్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ విశాఖపట్టణం, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంని లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్. డా.ఎ.గోపాలరావు ప్రారంభించారు. గత నెల ఇదే ప్రాంగణంలో చిల్డ్రన్స్ డే జరిగింది. ఇప్పుడు విభిన్న ప్రతిభావంతులకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డా. కె. రమాప్రభ మాట్లాడుతూ ప్రపంచంలో 13 కోట్ల మంది ఇది ప్రపంచ జనాభాలో 16% మంది, మన దేశం లో 2.2% జనాభా వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నారు. వారిని ప్రధాన స్రవంతి లోకి తీసుకొని రావడం కోసం ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హెడెన్ స్ట్రీట్స్, లెజెన్ షెల్టర్, సన్ ఫ్లవర్ స్కూల్, ధాస్ ఫౌండేషన్, ప్రజ్జల వాణి వెల్ఫేర్ సొసైటి, పావని స్కూల్ నుంచి కొంతమంది వ్యక్తిగతంగా విద్యార్థులు హాజరయ్యారు. డ్రాయింగ్, పాటలు, ఫాన్సీ డ్రెస్, డ్యాన్స్, ఉపన్యాసము, విచిత్ర వేషధారణ, ప్రదర్శనలు చేశారు. వారిలో సృజనాత్మకతకు అద్దం పట్టే లా ప్రదర్శనలు చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విశాఖపట్టణం వారు విజయలక్ష్మి, రమా విద్యాసాగర్ సహకారం అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్, బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ దుర్గా ఎం.వి.ఎన్ దుర్గాప్రసాద్, ప్రెసిడెంట్ లయన్ ఎం.ఎం. మహేష్, సెక్రటరీ వి.వి.ఎన్. నాయుడు, జి.ఎస్.వి మాణిక్యాల రావు, డి. ప్రసాదు రాజు పాల్గొన్నారు. ధాస్ ఫౌండేషన్ హెల్త్ కో ఆర్డినేటర్ కె. మురళీ కృష్ణారావు, హెడెన్ స్ట్రీట్స్ శ్రీనివాస రావు, లెజెన్ షెల్టర్ వేణుగోపాల్ రెడ్డి, వి. డబ్లు. ఎస్ అలివేలు, మైథిలి సన్ ఫ్లవర్ స్కూల్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ నుంచి ఎ. మణి, కళ్యాణి, భవాని పాల్గొన్నారు.

Invitation

BUSINESS BY BRAHMIN

ఉత్తరాంధ్ర బ్రాహ్మణ వ్యాపారుల ఆత్మీయ కలయిక
మరియు కార్తీక వన సమారాధన

Date: Sunday 10th December 2023, 9.00 AM onwards

Venue: "Viswanadha institute of pharmaceutical sciences"
Pendurthi-Anandapuram Rd, Sontyam, Visakhapatnam

Exclusive Brahmin Business / Profession family get together
Guests with prior registrations are allowed

Business Introductions * Mini Exhibition * Traditional Food *

A Confederation of Brahmin Community Regd 191/2020 Initiative
www.businessbybrahmin.com

Sri Cheruvu Ramakotayya 9848197933
Sri Parimi Nagendra 9948434558
Sri CA D M Rao 9866156365
Dr M. Upendra Srinivas 7981172267
Sri Ganti Ravi Kumar 9440357499
Sri Kavuri Charan Kumar 9246625822
Sri Dusi Rajeshwara Rao 9848040710
Sri G. Ram kumar 9618080060
Sri Nelakanti NVSS Murthy 9951733369
Vishakha Samacharam Sri Veerabhadra Rao 9393949345
BBB Founder & President Sri Burra Phani Chandra 9848184457
BBB Founder & Secratary Sri Parimi Giri 9848311110

థీమ్ పార్కుల పనులు త్వరగా పూర్తి చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2 పరిధిలో నూతనంగా చేపట్టిన థీమ్ పార్కుల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రెండవ జోన్ మధురవాడ పరిధిలోని పాతుల మల్లయ్య పాలెం ఆఖరి బస్టాప్ వద్ద వున్న యోగా థీమ్ పార్కును, బక్కన్నపాలెం లచ్చిరాజు లే అవుట్ నందు స్నోర్డ్ పార్కును, మధురవాడ ఉజ్వల హాస్పిటల్ వద్ద సమీపాన గల ఎమ్మెస్సార్ లేఔట్ నందు పార్కు ను, గొల్లల ఎండాడ వై.ఎల్. పి. లేఔట్ లోని ఫామ్ గార్డెన్ థీమ్ పార్క్ ను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా థీమ్ పార్క్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, తక్కువ ఖర్చు నిర్వహణతో కూడిన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, యోగాసనాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేయాలని, పాదచారులకు ఇబ్బంది కలగకుండా పార్కు చుట్టూ ఉన్న రోడ్డు పై అడ్డంకులను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి బక్కన్నపాలెం లచ్చిరాజు స్నోర్డ్ పార్కును పరిశీలించి పార్కులో చేపడుతున్న షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, వాలీ బాల్ మొదలైన స్పోర్ట్స్ కోర్టు పనులను పూర్తి చేయాలని, కబడ్డీ కోర్టుకు బదులుగా ఆ ప్రదేశం లో పిల్లల ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని, త్వరగా సీడనిచ్చే పెద్ద మొక్కలను నాటించి వాటిని సంరక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే మధురవాడ ఉజ్వల హాస్పిటల్ సమీపంలోని ఎమ్మెస్సార్ లేఔట్ నందు ఉన్న పార్క్ ను పరిశీలించి మొక్కలను నాటి, పచ్చదనంతో పార్కు ను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గొల్లల ఎండాడ వై .ఎల్. పి. లేఔట్ లోని ఫామ్ గార్డెన్ థీమ్ పార్క్ ను పరిశీలించి ప్రజలకు ఆహ్లాదకరాన్ని కలిగించే మొక్కలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పార్కులలో పనులను త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నివాస సంక్షేమ సంఘం సభ్యులు పార్కుపై దృష్టి సారించి వాటిని ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేసినందుకు సభ్యులు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పార్కులను అభివృద్ధి చేశామని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత నివాసిత సంక్షేమ సంఘం సభ్యులు పై ఉందని వారికి సూచించారు.

ఈ పరిశీలనలో పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరావు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజ్, ఎ.సి.పి శాస్త్రి, ఎ.ఎం.ఓ.హెచ్ డా.ఎన్.కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వంశీక్రిష్ణ, ఏ.ఈ సురేష్, హార్టికల్చరిస్ట్ గాసిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తతో నిర్వహించాలి

కైలాసగిరి, (విశాఖ సమాచారమ్): ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరిలో శుక్రవారం స్టాఫ్ పరేడ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు సారథ్యంలో పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీ కి గౌరవ వందనం చేశారు. పరేడ్ ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు ముద్దాయి ఎస్కార్ట్ విధులు నిర్వహించు సమయంలో కోర్టులు రిమాండ్ విధించిన నిందితులను జైలుకు తరలించు సమయంలో గాని, జైలు నుండి కోర్టు లలో విచారణ నిమిత్తం తీసుకుని వచ్చే క్రమంలో, పోలీసులు నిందితులు తప్పించుకునే అవకాశం లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు.

తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితుల ఎస్కార్ట్ వెళ్లే సమయంలో నిందితుల యొక్క నేర చరిత్ర పరిగణలోకి తీసుకొని అప్రమత్తతో ఎస్కార్ట్ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు.

గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణ చర్యలకు లోనుకాకుండా అప్రమత్తతో ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ విని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, వెంకట్రావు మరియు అరవింద్ కిషోర్, ఆర్ఎస్సైలు ఆదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.2,000 నోట్లు కొనసాగింపు

ఆర్బీఐ సంచలన ప్రకటన

దేశంలో 2,000 రూపాయల నోట్ల చలామణిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంచలన ప్రకటన చేసింది. ఈ నోట్ల లీగల్ టెండర్ ఇంకా కొనసాగుతోందని ప్రకటించింది. వాటిని బ్యాంకుల్లో డిపాజిట్ లేదా, మార్పిడి చేసుకోవచ్చని తెలిపింది. ఇంకా 9,000 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే నోట్లు తిరిగి రావాల్సి ఉందని పేర్కొంది.

ఇదివరకు ఆర్బీఐ ఈ నోట్ల మార్పిడికి పుల్ స్టాప్ పెట్టిన విషయం తెలిసిందే. దేశంలో 2,000 రూపాయల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మేలో ప్రకటించింది. దీనికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలను కూడా స్వీకరించబోమని స్పష్టం చేసింది.

అందుబాటులో ఉన్న నోట్లను బ్యాంకుల్లో మార్చిడి చేసుకోవడానికి ఈ ఏడాది అక్టోబర్ 8వ తేదీ వరకు గడువు ఇచ్చింది. దాని తరువాత 2,000 రూపాయల నోట్ల చలామణికి పూర్తిగా బ్రేక్ పడింది. ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 3.62 లక్షల కోట్ల వరకు 2,000 నోట్ల రూపాయల నోట్లు చలామణిలో ఉండేవి. మే 19వ తేదీ నాటికి ఈ సంఖ్య 3.56 లక్షల కోట్లకు తగ్గింది.

జూలై 31వ తేదీ నాటికి ఈ సంఖ్య మరింత తగ్గింది. ఆ నెల ప్రారంభంలో 3.14 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్న మార్కెట్‌లో చలామణిలో ఉన్న 2,000 రూపాయల నోట్లు అదే నెల 31వ తేదీ నాటికి 0.42 లక్షల కోట్లకు పడిపోయాయి. మే 19వ తేదీ నుంచి జులై 31వ తేదీ నాటికి 88 శాతం మేర నోట్లు తమ వద్ద జమ అయినట్లు ఆర్బీఐ గతంలో ఓ నివేదికలో వెల్లడించింది.

ప్రస్తుతం 97.26 శాతం మేర 2,000 రూపాయల నోట్లు రిజర్వ్ బ్యాంక్‌కు తిరిగి వచ్చాయి. ఇంకా 2.74 శాతం నోట్లు ఇంకా ఆర్బీఐకి తిరిగి రావాల్సి ఉంది. వాటి విలువ 9,760 కోట్ల రూపాయలుగా తేల్చింది. వాటి మార్పిడికి గానీ, వాటిని బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి గానీ.. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో- అవి ఆర్బీఐకి తిరిగిరాకపోవచ్చు.

2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలుఏర్పాటు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికా శుక్ల అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్ల..ఆయా నియోజకవర్గాలకు చెందిన ఈఆర్వోలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల సీఈవో అన్ని జిల్లాల్లో ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 పురోగతిని సమీక్షించారు. కాకినాడ జిల్లాలో ఎస్ఎస్ఆర్-2024కి సంబంధించి వివిధ అంశాలను జిల్లా కలెక్టర్..సీఈవోకు వివరించారు. మార్పులు చేర్పులు తొలగింపు అభ్యంతరాలకి సంబంధించి ఫారం- 6, 7, 8 పరిష్కారాలు, ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అందిన దరఖాస్తులకు పరిష్కారం, మీడియా కథనాలు, ఎపిక్ కార్డులు ముద్రణ, పంపిణీ, 18-19 సంవత్సరాల మధ్య ఉన్న ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్, నోడల్, సెక్టోరల్ అధికారులు నియామకం, ఫోటో, డెమోగ్రాఫికల్ సిమ్లరీ ఎంట్రీలు, పది అంతకంటే ఎక్కువ ఒకే డోర్ నెంబర్ ఉన్నవి వంటి అంశాలపై పురోగతిని జిల్లా కలెక్టర్ ..సీఈవోకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024 ప్రక్రియను చేపడుతున్నామన్నారు. ప్రధానంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ నెల 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటు నమోదు శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకూ నమోదైన ఫారమ్-6, 7, 8 ధరఖాస్తుల పరిశీలన, పరిష్కారాలను గడువులోపు పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధరరెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ ఎం.జగన్నాథం, ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676